# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 19, మార్చి 2025 | 16 పేజీలు




2వ పేజీలో..

## యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి ఏర్పాటు

ఈవోగా ఐఏఎస్ అధికారి..

యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కు అసెంబ్లీలో గ్రీన్ సిగ్నల్..

ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడంతో యాదగిరిగుట్టకు పూర్వ వైభవం..





# 'పది' పరీక్షలకు.. ఏర్పాట్లు పూర్తి

### ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు

**సూర్యాపేట జిల్లాలో 67, యాదాద్రి భువనగిరి జిల్లాలో 50, నల్లగొండ జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలు**

**హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు పకడ్బందీ పరీక్షల నిర్వహణకు చర్యలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుండి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చీఫ్ సూపరిన్టెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తయింది. ప్రశ్నాపత్రాల బండిల్స్ కూడా ఆ యా పరీక్షా కేంద్రాల పోలీస్ స్టేషన్ల పరిధిలో భద్రపరిచారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఎస్ఎస్సి బోర్డు వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు. ఆయా పాఠశాలలకు కూడా హాల్ టికెట్లు బోర్డు అధికారులు పోస్టులో పంపారు. సూర్యాపేట జిల్లాలో 67 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 11,912మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. విద్యుత్తు, మంచినీరు, డెస్క్ బెంచీలు , మరుగు దొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఎండ తీవ్రతల దృశ్య విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉంచుతున్నారు. వడదెబ్బ ఇతర అనారోగ్య కారణాలకు చికిత్స అందించేందుకు ప్రతి సెంటర్ వద్ద ఇద్దరు అందుబాటులో ఉంటారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి. సూర్యాపేట జిల్లాలో 702 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

2 లో..

# గరిడేపల్లిలో.. ఘరానా మోసం

**రూ.18 లక్షలు స్వాహా చేసిన సైబర్ నెరగాళ్లు**

**సైబర్ నేరగాళ్ల వేటుకు అమాయకుడు బలి**

గరిడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

గరిడేపల్లి మండలంలో ఘరానా మోసం జరిగింది. ఒక వృద్ధుడి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న సైబర్ నేరగాళ్ల 18 లక్షలు స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి ఒక

2 లో..





2వ పేజీలో..

## రబీ ధాన్య సేకరణకు యంత్రాంగం.. సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 18

2024 25 రబీ ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో రబీ ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు సంసిద్ధం

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా.. చేపట్టాలి

**కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి, మార్చి 18 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, యమ్ పి ఓ ల తో ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీరు,



2వ పేజీలో..

## పది పరీక్షలకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 67 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరంతా పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు సూర్యాపేట జిల్లాలో తనిఖీ చేస్తారు. విద్యార్థుల కు పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్టులో పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పెన్సిల్లు స్కేల్స్ ఉన్నాయి. ఏడు పరీక్షలు జరుగుతాయి. సైన్సు సబ్జెక్టుకు సంబంధించి రెండు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరం 24 పేజీలతో కూడిన బుక్లెట్ ఇవ్వనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. విద్యార్థు లు ఒకరోజు ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకొని చూసుకుంటే బాగుంటుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి సందేహాలు ఉంటే సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. 8247809660 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 105 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలు, 3 ప్రైవేటు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 18,666 మంది విద్యార్థులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాయనున్నారు. పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పరీక్షా కేంద్రాలు 31, ప్రైవేటు పరీక్షా కేంద్రాలు 19 ఏర్పాటు చేశారు. 8631 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 576 మంది ఇన్విజిలేటర్ లను యాదాద్రి భువనగిరి జిల్లాలో నియమించారు. పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ట్లు అధికారులు తెలిపారు. విద్యార్థు లు హాల్ టికెట్లను ఎస్ఎస్సి బోర్డు వెబ్సైట్ నుండి నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకుగాను బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు కూడా బస్సులు నడిపేందుకు నిర్ణయించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరిండెంట్, ఒక డిపార్టుమెంటల్ ఆఫీసర్ ఉంటారు. ఫ్లయింగ్, సెట్టింగ్స్ స్పాట్స్ కూడా ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారు. ఈసారి నిమిషం నిబంధన లేదు. 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. 9:35 వరకు పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారు. ఈసారి ఆయా జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేశారు. నవంబర్ నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం రెండు పూటలు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ప్రత్యేక తరగతుల సందర్భంగా స్నాక్స్ కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆకలి మంటలు తీర్చేందుకు స్నాక్స్ పంపిణీ చేసి ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించారు. తరగతులను విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఆయా జిల్లాలను ఫలితాల్లో అగ్రభాగాన ఉంచేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేశారు. పరీక్షలు రాసిన అనంతరం ఫలితాల ప్రకటనతో ఏ జిల్లా ఏ స్థానంలో నిలుస్తుందో తెలుస్తుంది.

## రబీ ధాన్యం సేకరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ఉద్దేశించి శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రబీలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/ రూపాయలు, సాధారణ రకానికి 2,300/ రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 5 వేల హెక్టార్లు సాగయ్యిందని, 12 లక్షల 14449 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 11 లక్షల 26021 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 5,68,152 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 5,57,869 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం



ఖరీఫ్ లో 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 2,10,000 మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 74,3 టన్నులు సన్న ధాన్యాన్ని కొన్నట్లు తెలిపారు. కాగా గత రబీలో జిల్లాలో 3 లక్షల 7018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను జిల్లావ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 304 కేంద్రాలు దొడ్డు ధాన్యం కొనుగోలుకు, 71 కేంద్రాలు సన్నధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 39 లక్షల 46,725 గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్ పాకెట్లతో పాటు, మందులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, అలాగే గన్ని బ్యాగులు, క్యాలిపర్లు ,తూకం కొలిచే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెంటనే ఓపిఎం ఎస్ ఎంట్రీ చేయాలని, ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే రైతుల నుండి పాస్ బుక్ ,ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలన్నిటిని తీసుకోవాల న్నారు. రైతులు ధాన్యం తేమశాతం 17 శాతానికి మించకుండా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 14117 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 200 క్యాలిపర్లు, 253 తూకం కొలిచే యంత్రాలు ఉన్నాయని , జిల్లాలో 146 రైస్ మిల్లులు ఉండగా ,6.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిసిఓ పత్య నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్డీవో, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రబీ ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ పై రూపొందించిన గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశారు . ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ హాజరయ్యారు

## యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి ఏర్పాటు

**యాదగిరిగుట్ట మార్చి 18 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు (వైటీడీ) ఉంటుందని వెల్లడించారు. ఈ బోర్డు పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు చైర్మన్, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని స్పష్టం చేశారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారని వెల్లడించారు. వైటీడీ బోర్డు విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చని తెలిపారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద పాఠశాలలను స్థాపించుకోవచ్చని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట భక్తులకు సరైన వసతులు లేవని ఆమె అన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం వసతులను ఏర్పాటు చేసిందని తెలిపారు. యాదగిరిగుట్టను మరింత మెరుగుపరిచేందుకే పాలక మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏటా రూ. 100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ పై అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ఆలయానికి పూర్వ వైభవం వస్తుంది. యాదగిరిగుట్ట దేవస్థానానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. యాదగిరిగుట్ట ఆలయానికి దేశం నలుముల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. గతంలో ఉన్న ట్రస్టు బోర్డుని నిర్వీర్యం చేశారు., గ్రిదీతి పేరు అభివృద్ధి మీద స్థానికుల యొక్క భూములు తీసుకొని అభివృద్ధి చేయలేదు. ఆలయం నిర్మాణం చేసినప్పటికి భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు అన్నారు. యాదగిరిగుట్ట ఆలయ వార్షిక ఆదాయం 224కోట్ల రూపాయలు వస్తుంది. యాదగిరిగుట్ట కొండపైన గతంలో 8,9 ఎకరాల్లో భక్తులు నిద్ర చేసే విధంగా చాలా సత్రాలు ఉండేవి. కానీ ఇప్పుడు నిద్ర చేయడానికి స్థలం లేదు. ఇదే యాదగిరిగుట్ట లో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమి ఉంది కాని అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు. ఆ భూమి లో అభివృద్ధి కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చిన ట్రస్టు బోర్డు లేక వెనక్కి వెళుతున్నారు. ఈ ట్రస్టు బోర్డు ద్వారా అక్కడ కూడా అభివృద్ధి చేయవచ్చు. స్థానిక, బయట నుండి వచ్చే వేదపండితుల కోసం వేద పాఠశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద స్థానిక ప్రజలు భూములు, షాపులు కోల్పోయరని వారికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర నలుమూలల 40,50 వేల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉంది. 2000వేల నుండి 5000వేల కార్లు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని కోరామన్నారు. గతంలో ఉండే ఆచారాలు గతప్రభుత్వం నిలిపివేసింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక కొబ్బరికాయ కొట్టే స్థలం, డార్మెంటరీ హాల్ ఓపెనింగ్, షాపుల పునరుద్ధరణ, ఆటోలను కొండపైకి అనుమతి, శటగోపం, లాంటి ఆచారాలను పునరుద్ధరించాము అన్నారు. భారత దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆలయ గోపురానికి బంగారు తాపడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.. యాదగిరిగుట్ట అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ఈ ట్రస్ట్ బోర్డు వల్ల యాదగిరిగుట్టకు పూర్వ వైభవం తీసుకోస్తాం. పూర్వవైభవం తీసుకొచ్చి ప్రపంచ వ్యాప్తంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది.. ఈ బడ్జెట్ లో కూడా యాదగిరిగుట్ట అభివృద్ధి చేసేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నామన్నారు.

## గరిడేపల్లిలో ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తి నిలువునా మోసానికి గురయ్యాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కి సైబర్ నేరగాళ్లు బెంగళూరుకు చెందిన సి.బి.ఐ పోలీసులమని చెప్పి సదరు వ్యక్తిని నమ్మించారు. మనుషులను కిడ్నాప్ చేసే ముఠాతో సంబంధం ఉందని అట్టి ముఠా నుంచి మీ అకౌంట్ కి కమిషన్ రూపంలో 30 లక్షలు వచ్చాయని చెప్పారు. మీ ఆధార్ కార్డు, ఎకౌంటు నెంబరు చూడగా ఈ విషయం బయల్పడిందని దీనిపై సిబిఐ కేసు నమోదు చేసిందని ఈ కేసులోకి ఇతర దేశాలలో ఉన్న మీ కుమారుడు మీ ఇతర కుటుంబ సభ్యుల పై కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉందని సదర వ్యక్తిని ఫోన్ లో బెదిరించారు. వారి మాటలు నమ్మిన సదరు వ్యక్తి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లకు చెందిన వివిధ ఎకౌంటులకు 18 లక్షల రూపాయలను చెల్లించాడు. ఇదంతా జనవరి నెల రెండో వారం నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు సైబర్ నెరగాళ్లు సదరు వ్యక్తిని ఫోన్లు బెదిరించి ప్రతిసారి కొంత మొత్తాన్ని వారి ఎకౌంట్లకు డబ్బులు కొట్టించుకున్నారు. 25 రోజుల వ్యవధిలో మొత్తం 18 లక్షలు సైబర్ నేరగాళ్లకు సదరు వ్యక్తి చెల్లించాడు. ఇంకా ఫోన్ చేసి సైబర్ నెరగాళ్లు బెదిరిస్తుండడంతో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పినట్లు తెలిసింది. సదరు కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. పోలీసులు ఈ వ్యవహారంపై విచారించడంతో వారంతా సైబర్ నేరగాలని గుర్తించినట్లు సమాచారం దీంతో బాధితుడు మోసం పోయినట్లుగా గుర్తించాడు. మొత్తానికి సైబర్ నెరగాళ్ల మోసానికి ఒక అమాయకుడు బలయ్యాడు. సైబర్ నేరాలపై పోలీసులు ఎంత అవగాహన కల్పించిన ప్రజల్లో చైతన్యం చేసిన ఎక్కడో ఒక దగ్గర సైబర్ నేరగాళ్ల మోసాలకు బలి అవుతూనే ఉన్నారు. గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ఈ సంఘటనే నిదర్శనం. ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

## యాదగిరీషుడిని దర్శించుకున్న మాజీ ప్రపంచ సుందరి

**యాదగిరిగుట్ట మార్చి 18 ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని మంగళవారం మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ ఈవో భాస్కర్ రావు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరము ఆలయ ముఖమండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఫోటో, ప్రసాదము ఆలయ ఈవో భాస్కరరావు అందజేశారు. అనంతరము మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ కి ఈవో భాస్కర్ రావు ఆలయ విశిష్టత, ఆలయ సాంప్రదాయాలను తెలియజేశారు మిస్ యూనివర్స్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

పన్ను వసూళ్లు, ఎల్అర్ఎస్, ల పై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్ల డుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్1,ఎల్2,ఎల్3 జాబి తాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదల కు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెజ్ చేసుకోవాల న్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగు నీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలని, ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలని, వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకులో జమ చేయాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇంది రమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపి కైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారా ణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డి.ఆర్.డి.వో నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డి ఈ ఈ టి. నాగేశ్వర రావు, ఎం. రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధులు కండి

:డిటిడిఓ ఎస్పీ రాజ్ కుమార్



**పెద్దవూర మార్చి 18 ప్రభాతవార్త** పెద్దవూర స్థానిక మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురయందు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించినటువంటి కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా డిటిడిఓ ఎస్పీ రాజ్ కుమార్, ఏసీఎంఓ డివి నాయక్ గారు పాల్గొని పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను, పరీక్షల్లో మంచి మార్కులు రావడానికి ఏ విధమైనటువంటి టిప్స్ ను అనుసరించాలనే గైడెన్స్ను, పరీక్షలు అంటే భయంతో కాకుండా ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమై బాధ్యతతో రాయాలని, మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను, పదవ తరగతి తర్వాత ఏ విధమైన కెరియర్ని ఎంచుకోవాలో, అందుబాటులో ఉన్నటువంటి విద్య, ఉద్యోగ అవకాశాలను ప్రస్తుతం ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో కాంపిటేటివ్ స్పిరిట్ తో విద్యార్థుల యొక్క అవసరాలు, ఆసక్తులు, సామర్థ్యాలు, అర్హతలను అనుసరించి భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఉద్బోధించారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డి బాలోజీ నాయక్, వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, స్పెషల్ !! చలకుర్తి హెచ్ డబ్ల్యు ఓ వై సుధాకర్, పులిచెర్ల హెచ్ డబ్ల్యూ ఓ ఎం శ్రీనివాస్, అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ కె రామ్ రెడ్డి, బి. కృష్ణ, డి సైదులు, బి.సురేందర్, ఎం శాంతి, పి ఈ టి డి రామయ్య, వసతి గృహ సిబ్బంది సాంబయ్య, నాగేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటిని అడ్డుకోవద్దు

: సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 18:** డి25 కాల్వ పై పైన సాగు చేస్తున్న రైతులు కిందికి రాకుండా నీటిని అడ్డుకోవడం సరికాదని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. మంగళవారం అనుముల మండలం లోని మారేపల్లి రైతులతో కలిసి డి25 కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలో ప్రవహిస్తున్న నీరు ఎవరికీ వారు కర్రలతో, మొద్దులతో నీటి ప్రవాహాన్ని అడ్డుకొని మళ్ళించడం ద్వారా కింద సాగు చేస్తున్న రైతులకు ఇబ్బంది అవుతుందని అలా చేయకుండా ఇరిగేషన్ అధికారులు కాలువను పర్యవేక్షించాలని సూచించారు. నిబంధన ప్రకారం తూముకు సరిపోను నీరు వస్తుందని దీంతో అందరి పొలాలకు నీరు సరిపోతుందన్నారు. మారేపల్లి లో సుమారు 50 ఎకరాల పంటకు నీరు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠి డి25 కెనాల్ ను పరిశీలించి పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతుల సమక్షంలోనే కాలువలు వేసిన మొద్దులను తీసివేశారు. తుర్కపల్లి నుంచి మారేపల్లి వరకు వచ్చే కెనాల్ వెంట పరిశీలించారు. వారి వెంట ఈఈ నెహ్రూ, డిఈ పరమేష్, తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, ఎస్సై సతీష్ రెడ్డి, ఏవో సరిత తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అడిషనల్ కలెక్టర్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 18:*

ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ సందర్శించారు. వారినీ ఆలయ పాలక మండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు ఆశీర్వచనం చేశారు. అనంతరం పాలకమండలి



సభ్యులు అడిషనల్ కలెక్టర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనుముల మండలంలోని సెట్ కాన్ఫరెన్స్ లో పాల్గొని మార్గంలో ఉన్న దేవాలయాన్ని వారు సందర్శించారు. సన్మానించిన వారిలో గౌరవ అధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, వ్యాపారవేత్త చిట్టిపోడు యాదగిరి మండల అధ్యక్షులు కొందూరు వెంకటరెడ్డి శివాలయం అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు గౌని రాజు రమేష్ యాదవ్ పేరు బాలకృష్ణ యాదయ్య రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు నాగయ్య బందిలి సైదులు కేశవులు పూజారివి రామాచారి విష్ణుశాలు తదితరులు ఉన్నారు. శివాలయం వివాదంపై అడిషనల్ కలెక్టర్ కు వినతి: హాలియా శివాలయానికి సంబంధించిన భూమి వ్యవహారంపై శివాలయం కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కు విచారణ జరపాలని వినతిపత్రం సమర్పించారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



**పెద్ద అడిశర్లపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** క్రీడా పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమే అని, నేటి యువత విద్యార్థి దశ నుండే చదువుతోపాటు ఆటల పోటీలలో కూడా రాణించాలని, సూర్య హాస్పటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు పీఏ పల్లి ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ పోతేం అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో ప్రథమ బహుమతి నేనావత్ తండా, రెండవ బహుమతి పిఏపల్లి క్రీడాకారులు గెలుపొందారు, డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రథమ బహుమతి 30016, దాత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, రెండవ బహుమతి 20016, దాత వంగాల శ్రీనివాస్ రెడ్డి, మూడవ బహుమతి 10016 దాత అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డిలు గెలుపొందిన వారికి చేతుల మీదగా బహుకరించారు, అనంతరం ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతేకాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతోపాటు శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పడతాయని అన్నారు, యువత పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని స్నేహపూరకమైన సంబంధాలు పెంపొందించుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో వంగాల శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, దుగ్యాల యాదగిరి బొల్లి గోర్ల కొండలు, సల్ల అన్వేష్, పిల్లి కృష్ణయ్య, సంకు జాన్ రెడ్డి, నిర్వాహకులు పోతేం అంబేద్కర్, ధర్మపురం నవీన్, పంది మణిపాల్, పోతెం రాంబాబు, పేర్ల విజేందర్, పేర్ల మహేందర్, పేర్ల సైదులు, పేర్ల ప్రవీణ్, కూరాకుల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## అదుపుతప్పి ఆటోను ఢీకొట్టిన లారీ

### యువకుడు మృతి. పలువురికి గాయాలు



**మిర్యాలగూడ, మార్చి 8 ప్రభాతవార్త** వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందగా డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్నగర్ శివారులోని సాంబశివ రైస్మిల్లు సమీపంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన కాటం ఆంజనేయులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తు న్నాడు. సాయంత్రం కుటుంబీకులతో పాటు మిర్యాలగూడలోని లారీ అసో సియేషన్ కార్యాలయం నుంచి ఓ యువకుడిని ధీరావత్ తండా క్రాస్రోడ్డు వద్ద దించేందుకు వెళ్లాడు. క్రాస్రోడ్డు వద్ద ఆటో నిలుపుతుండగా వేగంగా దూసుకొచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న బీహార్కు చెందిన కృష్ణకుమార్ (22) తీవ్రగాయాలై ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఆంజనేయులుతోపాటు అతడి కుటుంబీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచార కేసులో దోషికి 25 ఏండ్ల జైలు శిక్ష

*మోతె.. మార్చి 18 ప్రభాత వార్త...*

మైనర్ బాలికపై ఆకృ త చర్యలతో పైచాచిక ఆనందం పొందిన వ్యక్తికి 25 ఏండ్ల జైలు శిక్షతో పాటు 20 వేల రూపాయల జరిమానను న్యాయస్థానం విధించింది. వివరాల్లోకి వెలితే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన నల్లగట్టు లక్ష్మయ్య (42)పై నేర నిరూపన కావడంతో మంగళవారం సూర్యాపేట చిన్న పిల్లలపై అత్యాచార నిరోదక చట్టం కేసుల న్యాయస్థానం విధులు నిర్వహిస్తున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం. శ్యామ్ శ్రీ ముద్దాయిన దోషిగా నిర్ధారిస్తూ దోషికి 25 ఏండ్ల జైలు శిక్ష 20వేల జరిమాని విధించారు. దీంతో పాటు బాదితురాలుకు రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోర్టు పేర్కొంది. వివరాల్లోకి వెలితే మోతె మండలానికి చెందిన బాదితురాలి తల్లితమ పాలివాండ్లలో ఒకడు 18052023 సంవత్సరంలో చనిపోవడంతో అక్కడకు తమ వెంట ఇద్దరు పిల్లలను తీసుకవెళ్లింది. బాదితురాలి తల్లి వద్ద ఇద్దరు పిల్లలు ఉండడంతో తమ పాలివాడైన లక్ష్మయ్య బాదితురాలి తల్లి వద్దకు వచ్చి ఇద్దరిలో ఒక పాపను చూసుకుంటానని చెప్పి 6 ఏండ్ల వయస్సు గల పాపను తన వెంట తీసుకపోయినాడు. కొంత సమయం తర్వాత లక్ష్మయ్య ఆ అమ్మాయిని బాదితురాలి తల్లికి అప్పగించాడు. రెండు రోజుల తర్వాత ఆ అమ్మాయికి కడుపు నొప్పి వాంతులు రావడంతో తల్లి ఆసుపత్రికి తీసుకవెళ్లి డాక్టరుకు చూపగా మందులు రాసి ఇచ్చారు. మందులు వేసుకున్న నొప్పి తగ్గకపోవడంతో బాలికను ఏమి జరిగిందని తల్లి అడగడంతో విషయం చెప్పింది. దీంతో బాధితురాలి తల్లి 23052003న మోతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు పై మోతే పోలీస్ కేసు నమోదు చేసుకుని అనుమానితుని కోర్టు లో హాజరు పరిచి అప్పటి సీఐ వీరరాఘవులు అభియోగ పత్రాలు దాఖలు చేశారు. విచారణ అనంతరం న్యాయస్థానం అనుమానితుని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు చెప్పింది. ప్రాసిక్యూషన్ తరపున కాకి రామిరెడ్డి వాదించారు. లైజర్ ఆఫీసర్ గా గంపల శ్రీకాంత్, భరోసా లీగల్ అడ్వైజర్ గా జ్యోతి, పోలీస్ కానిస్టేబుల్ నాగరాజు ఉన్నారు.

## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ: ఇద్దరి మృతి

*డిండి, మార్చి 18, ప్రభాతవార్త*

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. డిండి మండలం కొత్తతండాకు చెందిన జటావత్ శక్రు(55) ద్విచక్ర వాహనంపై చర్కుపల్లి నుంచి తమ క్లాపూర్ వెళ్తుండగా.. అదే మార్గంలో పైశే షాయికుంటకు చెందిన వింజమూరి సాయి(22) ద్విచక్ర వాహనంపై అతివేగంతో తవక్లాపర్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. హాజ్యతండా వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేక రించారు. మృతదేహాలను శవ పరీక్షల నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపు కున్నట్టు ఎస్సై రాజు తెలిపారు.

## బెట్టింగ్ యాప్ లకు పాల్పడితే కఠిన చర్యలు

కట్టంగూర్ ఎస్ఐ రవీందర్

**కట్టంగూర్, మార్చి 18, ప్రభాతవార్త** యువత బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో ఉండి మంచిగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని కట్టంగూర్ ఎస్ఐ రవీందర్ అన్నారు. నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటన లో తెలిపారు, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉన్న క్రమంలో గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారాన్ని అందించాలన్నారురానున్న క్రికెట్ ఐపీఎల్ లో బెట్టింగులకు పాల్పడవద్దని హెచ్చరించారు. యువత, విద్యార్థులు తక్కువ సమయంలో అధిక డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో ఈ బెట్టింగ్ యాప్ లలో పాల్గొని తీవ్రంగా నష్టపోయి, అప్పులపాలై తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఒక్కొక్కసారి ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డుతున్నారని విచారం వ్యక్తం చేశారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి



*)నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త:*

మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎం ఆర్ సి జిల్లా నుంచి వచ్చిన ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, కంపాక్స్, బ్లూ పెన్నులు5, బ్లాక్ పెన్ ఒకటి పెన్సిల్ ఒకటి స్కేల్ ఒకటి చొప్పున మండలంలోని అన్ని పాఠశాలలకు మంగళవారం మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు పంపిణీ చేశారు .ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తప్పకుండా ఈ సామాగ్రి అంతా ఇవ్వాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు విద్యార్థులు పరీక్షా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్షలు మంచిగా రాసి 100 శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు నందిగామ రామారావు గురుస్వామి ఎంఎస్ నాగరాజు మెసెంజర్ అంజన్, సత్యనారాయణ, అనూష పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేయాలి



*నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు రాష్ట్రంలో గ్రూపు ఒకటి, గ్రూప్ 2, గ్రూపు 3 ఉద్యోగ ఫలితాలను నియామకాలను వెంటనే నిరుకల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నడిగూడెంలో చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం నాలుగవ రోజుకు చేరింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేయకుండా కాలయాపన చేస్తూ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు మిగతా ఉద్యోగ ఫలితాలను నియమా కాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణకు సామాజిక న్యాయం జరిగే విధంగా చట్టం చేయాలని తెలుపుతూ అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు ఫలితాలను చేపట్టారాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఇదేవిధంగా కొనసాగిస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా భూస్థాపితం చేస్తామని తెలియజేశారుఈ దీక్షలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మిట్టగలుపుల మోషే మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, ఎం ఈ ఎఫ్ ప్రొఫెసర్ పెరెల్లి కోటి, తెల్లబెల్లి అధ్యక్ష ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు, చేకూరు కృష్ణ, నెమ్మది కాంతారావు, నెమ్మది స్వామి, వేణుగోపాలపురం అధ్యక్ష కార్యదర్శులు, సంపతి లక్ష్మీ ్మనారాయణ, సంపతీ వీరబాబు, తెల్లబెల్లి కోశాధికారులు ఆనందరావు, నాగరాజు, రిషి, వెంకన్న, పవన్, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నియమాకాలను చేయాలి

*మునగాల మార్చి 18 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగ నియమాకాలను నిలుపుదల చేయాలని,6వ రోజు మంగళవారం స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం నిరసన దీక్షలుచేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,అధ్యక్షతన లంజపల్లి శ్రీను మాదిగ, ఆరో రోజు దీక్షలను ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యద ర్శిలు కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాతకోట్ల నాగరాజు మాదిగ,లు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగనియమాకాలను చేపట్టాలని, అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ యువజన సంఘం నాయకులు గడ్డం లక్ష్మీ ్మనారాయణ యాదవ్,హాజరై ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని,బీసీసంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తూ తెలిపారు,ఈకార్యక్రమంలో జిల్లేపల్లి. ఎల్లేశ్వరావు, గోపి, దర్శనం.వెంకన్న, నాగెల్లి శ్రీను,దర్శనం రాంబాబు,పొన్నాల ప్రవీణ్, దర్శనం చిన్న గోపి, నాగెల్లి సాయికుమార్, బాలునాయక్, కంభంపాటి సంతోష్ కుమార్, పాల్గొన్నారు .

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



*కోదాడ ,మార్చి 18 ,ప్రభాతవార్త:*

ప్రస్తుతం ఏసంగి సీజన్లో వరి పంట కోతలకు వస్తున్న సందర్భంగా వరి పండించిన రైతులు నష్టపోకుండా మద్దతు ధర వచ్చేలా చూడాలని అ ఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారంఆర్డీవో సూర్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరి పంట కోతలు సమీపిస్తున్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రైతులు, ధాన్యం కమిషన్ ఏజెంట్లు, రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోకుండా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో హెచ్ఎంటి,చింట్లు వంటి సన్నారకం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర తో పాటు ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనసును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, వక్కవంతుల నరసింహారావు, ఉదయగిరి, కొల్లు వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార రథం ప్రారంభం.

*కోదాడ, మార్చి 18, ప్రభాతవార్త:*



వేద పండితుల తిథి నక్షత్రం ప్రకారం ఈనెల 21న జరిగే కోదాడ నాభిశీల శీతల మాత (బొడ్రాయి) ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం పున ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవ ప్రచార రథాన్ని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.!! బొడ్రాయి పున ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, పున ప్రతిష్ట కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యాడ్స్, పెన్నులు పంపిణీ

*నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త:*



మండలం లోని రత్నవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శారద అధ్యక్షత వహించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మునుముందు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు . జిల్లా నుంచి పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పెన్సిలు కంపాక్స్ స్కేలు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట చారి, ప్రమీల , రజినీ , కృష్ణవేణి , నారాయణరావు, నరేంద్ర, కరుణాకర్,పుల్లయ్య, సిఆర్పి నందిగామ రామారావు విద్యార్థిని విద్యార్థులు యశ్వంత్, లహరి, శృతి ,ఉదయ్, నవీన్, అభిషేక్, మనోజ్, అభిలాష్ ,లోకేష్, రాము, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



*అనంతగిరి మార్చి 18 ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలుచేయాలని సిపిఎం పార్టీ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని తాహశిల్దార్ హిమబిందుకు మోమోరండం అందజేశారు.అనంతరం జిల్లా నాయకులు ములకలపల్లి రాములు,కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని అమలుచేయడంలో విఫలమైందని అన్నారు.గత ప్రభుత్వంలో రేషనకార్డులు లేక ప్రజలు అనే ఇబ్బందులు పడ్డారని,తిరిగి ఈ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొక తప్పుడు లేదన్నారు.గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు, ఎస్.కె కబీర్ దాస్, గోపతి బిక్షమయ్య, సాదే శ్రీనివాసరావు,గోపతి లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*అనంతగిరి మార్చి 18 ప్రభాత వార్త:*



గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ అనంతగిరి మండల అధ్యక్షుడు డేగ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పాలవరం గ్రామంలో గ్రామపంచాయతీలో సిబ్బంది ప్రసాద్ విధి నిర్వహణలో ఉండగా ఓ వ్యక్తి దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు.గ్రామంలో వేతనాలు ఇవ్వడంలో ఆలస్యమైన నిరంతరం గ్రామంలో అందుబాటులో ఉంటూ చాలీచాలని జీతాలతో బతుకును వెళ్ళబోసుకుంటున్నామని, గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.ఈ విషయం మై మాదాసు ప్రసాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని,సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు గుండు సురేష్,రాంబాబు,కుక్కల కిరణ్,వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరులో ఎమ్మార్పీఎస్ దీక్షలు

*చిలుకూరు మార్చి 18 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంత వరకు ఎలాంటి నియా మకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమ వారం తహసీల్దార్ కార్యాల యం ముందు ఎంఆర్పి ఎస్. ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో గ్రూప్ 1. గ్రూపు 2గ్రూపు 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు అనంతరం అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెప్పంగు సూరి మాదిగ. సీనియర్ రిపోర్టర్ కాంపాటి గురవయ్య మాదిగ సిద్ధిల శ్రీను మాదిగ బాలు మాదిగ పెద్ద వెంకటేశ్వర్లు మాదిగ కాంపాటి నాగరాజు మాదిగ సిద్ధిల శ్రీను అఖిల్ మాదిగ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవ చూపి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

*బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ చూపి రాయరావుపేట గ్రామంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలోని 178 సర్వే నంబర్లు గల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గతంలో సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ నేటికీ ఇండ్ల నిర్మాణం కాలేదని అన్నారు. 2021 లో మరోసారి సిపిఎం ఆధ్వర్యంలో పేదలు చేసిన పోరాటం ఫలితంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి బోర్డు నాటారే తప్ప ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంచేసి ఇవ్వడానికి కట్టుబడి ఉందని చెబుతున్నదని, ఎమ్మెల్యే చొరవ చేసి ఇంటి స్థలం లేని పేదలను, అర్హులైన పేదలను గుర్తించి ఇట్టి స్థలంలో ఇందిరమ్మ



ఇండ్లు మంజూరుచేసి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎరుకలి ఎల్లయ్య గౌడ్ రేసు రామచంద్రారెడ్డి, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, మెట్టు వినోద్ కుమార్, ఎండి షరీఫ్, ఎండి బాబా, గాడి కృష్ణ, బండ యాదగిరి, బండ శివకుమార్, పసుపుల నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశం పురోగతి సాధిస్తుంది

*భువనగిరి రూరల్ మార్చి 18 ప్రభాతవార్త*

:పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన భారతదేశంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కె కృష్ణసాగర్ రావు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుందని అన్నారు, ఎన్నికల ఖర్చు తగ్గుతుందని ప్రజాస్వామ్యం ఎన్నికల నోటిఫికేషన్ లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా సత్వర అభివృద్ధి జరుగుతుందని, అవినీతి లేని భారతం నిర్మించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చారని, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెవెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల నిర్వహించి ప్రజల్లోకి అవగాహన కల్పించాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఇండక్షన్ జిల్లా కోకన్వీనర్ పిసారి తిరుమల్ రెడ్డి, ముచ్చల సాయి కిరణ్, బిజెపి నాయకులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి



రవీందర్, సిఎన్ రెడ్డి దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ్, ఎలె చంద్రశేఖర్, మాయ దశరథ, పట్నం శ్రీనివాస్, నీలం రమేష్, కోళ్ల బిక్షపతి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి, మహేశ్వరి, యట పెంటయ్య, కందురి అచ్చయ్య ,పట్నం కపిల్, కస్తూరి మాధురి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, దశరథ, సురేష్ రెడ్డి, వినోద్, శ్రీధర్ రెడ్డి, రమేష్, కృష్ణ, గంగేష్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నేతలను ముందస్తు అరెస్ట్

*ఆత్మకూరు(ఎం) మార్చి 18 ప్రభాతవార్త:*

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ ఆంక్షలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్నికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మంగళవారం తెల్లవారు జామున నుండి మండలంలో విద్యార్థి విభాగం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను కాలరాస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ మీద కక్ష పూరతంగా వ్యవహారిస్తునదన్ని, రాష్ట్రము లో కనీసం విద్యా శాఖ మంత్రి ని నియమించే పరిస్థితి లేదని దాని వలన పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ గాడి తప్పిందని,



గురుకల స్కూల్స్ లో ఈ 15 నెలల కాలం లోనే దాదాపు గా 90 మంది విద్యార్థులు చనిపోయిన కనీసం పరామర్శించని సీఎం రేవంత్ రెడ్డికి ఆపాపం తగులుతుందని అన్నారు. అరెస్ట్ అయినా వారిలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ లో అంగన్వాడీ ఉద్యోగుల నిరసకలెక్టర్ హామీతో ధర్నా విరమణ

*భువనగిరి రూరల్ మార్చి 18 ప్రభాతవార్త*



:అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో భాగంగా మంగళవారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన 48 గంటల వంట వార్పు అనంతరం ర్యాలీగా బయలుదేరి నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకెల్లగా పోలీసులకు అంగన్వాడీ ఉద్యోగులకు తోపులాట మధ్య కలెక్టరేట్ ఛాంబర్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి జయలక్ష్మి ్మ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో అంగన్వాడీలకు నెలకు 18 వేలు ఇస్తామని , పి యఫ్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నదని గతంలో ఇచ్చిన హామీలను రేపు బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ సాక్షి గా రేవంత్ రెడ్డి ప్రకటించాలని, రాష్ట్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ హై కోర్ట్ ఇచ్చిన తీర్పు , సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్ట్ ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం (వినిశి) ని జూన్ నుండి అమలు చేయడం కోసం కుట్ర చేస్తుందని దాన్ని రద్దు చేసి ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని పెండింగ్ లో ఉన్న 10 నెలల వేతనం ఇవ్వాలని, అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేసవి సెలవులు అమలు చేయాలని, బిఎల్ ఓ డ్యూటీలు రద్దు చేసికారుణ్య నియామకాలు చేపట్టాలని కలెక్టర్ కు తెలియజేయగా ఆయన స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కలెక్టరేట్ ముట్టడితో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం , అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బురుగు స్వప్న , చిలువేరు రామకుమారి , సిఐటియు నాయకులు మాయ కృష్ణ , కొల్లూరు ఆంజనేయులు, యూనియన్ జిల్లా నాయకులు కళ్యాణి , గంగుల రమ, పద్మ , రుక్మిణి , ప్రమీల , వసంత , సయేదా , ఉమ , జ్యోతి , శ్యామల , సునీత , సుజాత , సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం రాజీవ్ యువ వికాసం

*రామన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త*

నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం రాజీవ్ యువ వికాస పథకమని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రవిచంద్ర తెలిపారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిల దొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కొక్క లబ్ధిదారునికి నాలుగు లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుండి 80!! వరకు రాయితీని ఇవ్వడం సంతోషదాయకమని అన్నారు. ఈ పథకం కోరే దరఖాస్తుదారులు నేటి నుండి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఆధార్ కార్డు, కాస్ట్ ,ఇన్కమ్ సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, అలాగే ఏప్రిల్ 6 నుండి మే 30 వరకు అప్లికేషన్లు అధికారులు వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని ఈ పథకానికి వర్తింపజేయనున్నట్లు మేడి రవిచంద్ర తెలిపారు

## ఎమ్మెల్సీ నీ కలిసిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు

*బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోం రమేష్ కురుమ ఆధ్వర్యంలో మంగళవారం ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యం యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ, మంగ అశోక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, సోము ముత్యాలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన చింతల

*బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త*

:మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఏ ఏ బి సి చైర్మన్ ఎరుకల నవ్య, కనక బోయిన రాజ మల్లేష్, చిన్నగళ్ళ అశోక్, ఆరు ముళ్ళ శ్రీకాంత్, గాండ్ల రవి, మేకల మహేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఉపాధి పనులు చేపట్టాలి

### ...అడీషనల్ పిడి నవీన్‌కుమార్




**చింతపల్లి,18మార్చి,ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులు పారదర్శకంగా నిర్వహించాలని,విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అడీషనల్ పిడి నవీన్‌కుమార్ అన్నారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ పనులపై మండల స్థాయి 14వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించారు.మొత్తం 34 గ్రామ పంచాయతీ ఆవాస గ్రామాల్లో 2023 ఎప్రిల్ 1నుండి 2024 మార్చి 31 వరకు చేపట్టిన 3కోట్ల 31 లక్షల రూపాయల పనులకు చెల్లింపులపై సామాజిక తనికీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిట్ బృందం ఈ నెల 9వ తేదీనుండి 17వ తేదీ వరకు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టిందన్నారు.ఆడిట్ బృందం నివేదికను ప్రజా వేదికలో చదివి వినిపించారు.ఉపాధి పనులను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేసి పథకాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలన్నారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామీ పథకంలో గ్రామాలలో కూలీలకు పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల రైతుల పొలాల్లో కంపచెట్ల తొలగింపు,ఊట కట్టడాల నిర్మాణంతోపాటు తదితర పనులను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలోని ఫీల్డ్అసిస్టెంట్లు రోజువారి హాజరు పట్టికతోపాటు కూలీలకు సరైన వసతులు కల్పించాలన్నారు.మండలంలోని గ్రామాలలో గత వారం రోజుల నుండి సామాజిక తనిఖీ బృందాలు పర్యటించి గ్రామాలలో గతంలో జరిగిన ఉపాధి పనులను గుర్తించడం జరిగిందన్నారు.ఉపాధిహామీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇదిలా ఉండగా ఉపాధిహామీ సామాజిక తనిఖీలు తూతూ మంత్రంగానే జరిగిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్, దేవరకొండ క్లస్టర్ ఈపిడి డా.యామిని,క్యాసి పసివుద్దీన్, ఎంపిడివో సుజాత,ఎపివో శౌరిరెడ్డి,ఈసి సుమీర్,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

### ...మాజీ ఎంపిపి సరితానగేష్

**మర్రిగూడ,18మార్చి,ప్రభాతవార్త:** జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని మర్రిగూడ మండలంలోని నామాపురం మాజీ ఎంపిపి సరితానగేష్ అన్నారు.మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు ,సూర్యాపేట ప్రస్తుత ఎమ్మెల్యేను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు.నిత్యం ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసిన శాసన సభ్యుల గొంతు నొక్కడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అదేవిదంగా రాష్ట్రంలో ఇంకా రైతు రుణామాఫీ ,రైతుబంధు డబ్బులు ఇంకా ఎన్ని రోజులకు వారి అకౌంట్‌లోకి వస్తాయో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంచినీటి కొరత లేకుండా చూడాలి

### ....సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీదేవి



**చండూరు,18మార్చి,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఆర్డీవో శ్రీదేవి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.మండలంలో తాగు నీటి సమస్యపై మంగళ వారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎంపిడివో బి.యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు గ్రామాలలో తిరిగి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.అవసరమైతే పైప్‌లైన్‌ల లీకేజి, మరమ్మత్తులు చేయించి ,మంచినీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.యాదగిరి, తహసీల్దార్ జి.దశరథ,పంచాయతీ అధికారి జి.మాధవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య,గ్రిడ్ ఏఈ పూజిత,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,వాటర్‌మెన్లు, పాల్గొన్నారు.

## నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

### ... టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసచారి

**కొండమల్లేపల్లి,18మార్చి,ప్రభాతవార్త:** 2023-24 విద్యాసంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ప్రశ్న పత్రాలను మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇప్పటికైనా ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి డిమాండ్ చేశారు.మంగళవారం కొండమల్లేపల్లి కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సర కాలం



గడిచిపోయి మరల 10వ తరగతి పేపర్లు దిద్దే ప్రక్రియ ఆరంభం అవుతున్నప్పటికీ ఇంతవరకు రెమ్యూనరేషన్ ఇవ్వకపోవడం భాధాకరమని అన్నారు.ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ఈ నెల 20వ తేదీన టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయబోతున్నామని, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు,స్పాట్ వాల్యూవేషన్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సపావత్ భానుప్రకాష్, మండల ఉపాధ్యక్షులు శ్రీదేవి,మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ కోడి నరేందర్, మండల మహిళా కన్వీనర్ శోభారాణి,మండలకార్యకర్తలు నజీరుద్దీన్, నాగార్జున,సుధాకర్, డి.కోటయ్య,శంకరయ్య మధుసూదన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భవాని రామలింగేశ్వరస్వామి రథోత్సవం

*చింతపల్లి,18మార్చి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామంలో శ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రథోత్సవానికి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ బినమోని యాదయ్య, తీదేడు మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్‌రెడ్డి,దాసరి శ్రీనివాస్‌యాదవ్, కొరివి యాదగిరి,కలగోని యాదగిరి,కాయితి బుచ్చిరెడ్డి, మర్రు పాండురంగారావు, గొడుగు సత్తయ్య,సోనాగంటి కృష్ణమాచారి, మునగాల గురువాచారి, సోనాగంటి గోవర్ధనాచారి,గొడుగు సత్తయ్య, ఐతమోని మల్లయ్య,గునమోని శ్రీనివాస్,దాసరి ముత్తయ్య,తిరుమని పాపయ్య, మోర కిరణ్‌బాబు,గునమోని శ్రీనివాస్,కొండల్,స్థిరములు, కేశవచారి, లక్ష్మీపతి, బృంగి వెంకటయ్య,తిరుమని చంద్రవేఖర్,మర్ల శేఖర్, శంకర్, భారత్, ఆంజనేయులు,ధరణిపతి రమణారావు, అశోక్, రాజు, గునమోని రాములు, బల్దూరి వెంకట్, జి.వర్మ,శివర్ల అంజయ్య, గురవాచారి, శ్రీనివాస్,కాయితి వెంకట్‌రెడ్డి,శివర్ల శంకర్ యాదవ్,పూజారి సురభి కృష్ణమూర్తి,విశ్వనాధం,పరిపూర్ణాచారి,మరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాంగ ఆవిష్కరణ

*చండూరు,18మార్చి,ప్రభాతవార్త:*




మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం 11గంటలకు చండూరులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించబడుతుందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డేరం భాస్కర్ శర్మ, మురుకుంట్ల రాజేశ్వర శర్మ,దౌలతాబాద్ వాసుదేవశర్మ,నారాయణ చక్రవర్తి శర్మ,పెన్నా మోహన్ శర్మ,ఉప్పల బాలసుబ్రమణ్యంశర్మ,ఉప్పల అనిల్ కుమార్‌శర్మ, ఉప్పల అనంతగిరిశర్మలు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్యక్షులు చెరుపల్లి ప్రవీణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి మాడ పాపయ్యశర్మ,కోశాధికారి వేమవరపు వెంకటరమణ శర్మ,ఉపాధ్యక్షులు లోకా వెంకటేశ్వరశర్మ,పెద్ది ప్రవీణ్‌శర్మ,ఉప్పల అభిలాష్,పాలా నరేందర్‌శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే పనులు పూర్తి చేస్తాం

*చండూరు రూరల్,18మార్చి,ప్రభాతవార్త:*



పుల్లెంలనుండి బోడంగిపర్తి వరకు నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేస్తామని సంబందిత అధికారులు అన్నారు.మంగళవారం వారు మాట్లాడుతూ చెరువుకట్టపై వాహనాల రాకపోకలకోసం మాత్రమే చదును చేయించామని,ఇంకా ఎలాంటి పనులు చేపట్టలేదని అన్నారు.కల్వర్టు,రోడ్డు పనులు పూర్తి కాగానే ఇరిగేషన్ అధికారుల సూచన మేరకు చెరువు కట్టపై పనులు చేపడతామని తెలిపారు.పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## ముంపుకు గురవుతున్న కారోబార్‌తండాలో అధికారుల సర్వే

**కొండమల్లేపల్లి,18మార్చి,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల జలాశయం సామర్థ్యం పెంపువల్ల ముంపునకు గురవుతున్న వడ్యతండా గ్రామ పంచాయతీలోని కారోబార్ తండాలో మంగళవారం జిల్లాకు చెందిన ఎస్‌డిసి కార్యాలయం ఆర్ఐ



అశ్విని ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తండాకు చెందిన పలువురు గిరిజనులు పునరావాసం కింద నిధులు పారదర్శకంగా ఉండాలని, తండావాసులందరికీ నిబంధనల ప్రకారం నిధులు మంజూరు చేయాలని సర్వే అధికారులను కోరారు.తండాలో ఇప్పటికే 138 ఇండ్లకు సర్వే చేయగా,మరో 23 మంది సర్వేలో తమకు అన్యాయం జరిగిందని,21 మంది స్థలం కొలతల్లో తేడా జరిగిందని ఇటీవల జిల్లా కలెక్టర దృష్టికి తీసుకెళ్లగా,తిరిగి సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాంమూర్తి,కార్యదర్శి శిరీష,ఆర్‌అండ్‌బి ,నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను సృజనాత్మకంగా వినియోగించాలి

### డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 18** మంగళవారం రోజు స్థానిక నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం నిర్వహించిన గ్లోబల్ రీసైక్లింగ్ డే కార్యక్రమాన్ని అధ్యక్ష వహించి మాట్లాడిన డాక్టర్ బెల్లి యాదవ్ జనాభా విస్ఫోటనం మూలంగా ఏర్పడిన వనరులకొరత నివారణకు వ్యర్థాల పునర్వినియోగమే పరిష్కారమని, ప్రతి వ్యక్తి వ్యర్థాలను సృజనాత్మకంగా వినియోగించు కోవాలని, వ్యర్థాల పునర్వినియోగం ఆర్థికవృద్ధికీ దోహద పడగలదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. నిత్యజీవితంలో వినియోగించేప్రతివస్తువు వినూత్నం గా ఆలోచిస్తే మన అవసరాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగ పడగలదని, విద్యార్థులు వ్యర్థాల పునర్వినియోగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రధానా చార్యులు అన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సీనియర్ ఆంగ్లో పాధ్యాయుడు సందినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వ్యర్థాల రిసైక్లింగ్ మీద విద్యార్థులు వినూత్నంగా రూపొందించిప్రయోగాలన్నీ ఆచరణాత్మ కంగా ఉన్నాయని, వ్యర్థాల పునర్వినియోగం ఆదాయాన్ని మిగుల్చ గలదని, వ్యవస్థాపన రంగంలోనూ రీసైక్లింగ్ కు మంచి డిమాండు ఉందని,సమాజ హితంకోసం ఆలోచిస్తున్న యువకులుగా నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులుండటం అభినందనీయమని అన్నారు.కార్యక్రమానికి ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్అనుసంధానకర్తగా వ్యవహరించగా కామర్స్ విభాగాధిపతి హరిత, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, శ్రీను,ఉపేందర్,సతీష్,శివశంకర్,నర్సింహాచారి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్లోబల్ రీసైక్లింగ్ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రయోగ ప్రదర్శన పోటీల్లో విజేతలు ఐదుగురికి అతిథి వెంకటేశ్వర రావు చేతుల మీదుగా ప్రధానాచార్యులు నగదు పారితోషికాన్ని అందజేశాచారు.

## నకిరేకల్ మున్సిపల్ పరిధిలో వర్ధ కాలువను వెంటనే మరమ్మతులు చేయాలి

### సిపిఐ (ఎం ) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 18** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ పన్నాల గూడెం లోని 10వ వార్డులో మైసమ్మబాయి ప్రాంతంలో ఉన్న వరద కాలువను వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ అన్నారు మంగళవారం రోజు ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పన్నాల గూడెంలో పది పదకొండు వార్డులలో చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ మాట్లాడుతూ పన్నాలగూడెం అలియో గ్రో స్కూల్ వెనుక భాగంలో వరద కాలువ మురికి నీరు నిలవడం వలన పందులు ఈగలు దోమలు వాలి ఇక్కడ ఉన్న ప్రజలు వ్యాధులు రోగాల బారిన పడి చాలా ఇబ్బందుల కు గురి అవుతున్నారు । తీ అధికారులు వెంటనే ఇట్టి వరద కాలువ పై చర్యలు తీసుకోవాలి మరియు ఈ యొక్క వార్డులో మిషన్ భగీరథ వాటర్ సీసీ రోడ్లు లేక ఈ వార్డులో ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు మరియు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అన్ని రకాల పింఛన్లు ఇవ్వాలి వెంటనే ముంచిపాలిటీ అధికారులు పనులు చేపట్టాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు చిన్నబోయిన నాగమణి బహు రోజు ఇందిరా ఒంటెపాక కృష్ణ గురుజస్వరూప పన్నాల శశికళ పాల్గొన్నారు

## నకిరేకల్ మెయిన్ సెంటర్లో సీఎంకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 18*



నకిరేకల్ మెయిన్ సెంటర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షి స్తూ దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం పట్ల మన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఎస్సీ బీసీ సామాజిక వర్గాల నాయకులు మహిళలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ నగరికల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏసు పాదం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ గాదగోని కొండయ్య వ్యాసాలకు ఎంకన్న వెంకన్న గౌడ్ మాజీ ఎంపీపీ శ్యామల శ్రీనివాస్ గంగాధర్ పద్మపాల్గొన్నారు

## ఉపాధి పని ప్రదేశాల్లో నీరు నీడ మెడికల్ కిట్టు సౌకర్యం వెంటనే కల్పించాలి

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 18** ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు పని వద్ద కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని నీరు నీడ సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నార్కట్ పల్లి మండలంలోని ఔరవాణి,నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి వారి సమస్యలను తెలుసుకుని అనంతరం ఆయన ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి కార్మికులకు 20లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,వ్యవసాయ కూలీలకు,జాతీయ ఉపాధిహామీ కార్మికులకు కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ కోసం టెంటు వేయాలని, త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని,ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు ఏర్పాటుచేయాలని కోరారు.వడదెబ్బకు గురి కాకుండా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు కూలీలకు రోజువారిగా అందించాలని,కార్మికులందరికీ నూతనంగా పనిముట్లు ఇవ్వాలని,ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయమే పని ప్రారంభించి 10 గంటలలోపు పని ముగించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.చేసిన పనికి వారం వారము వేతనము చెల్లించాలని, కనీస కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామంలో ఎండిపోయిన పొలాలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం ఇచ్చి రైతులని ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దలు,రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు దోటి రేణుక,ఉపాధ్యక్షులు జక్కలి పార్వతమ్మ, కార్యదర్శి కల్లూరి నరసింహ, సహాయ కార్యదర్శి మాధగోని అలివేలు,నాయకులు బొంతల ప్రేమలత,ఇక్కూరి ఎల్లమ్మ,సింగం సత్తయ్య,ముప్పిడి ఈదయ్య,బొంతల లింగమ్మ,సింగం సాలమ్మ,ఇక్కూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.






## డంపింగ్ యార్డ్ తొలగించాలి

*చిట్యాల, మార్చ్ 18, ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని ఒకటో వార్డు చెందిన శివనేనిగూడెం గ్రామంలోని నివాస గృహాలకు అతి దగ్గరలో ఉన్నటువంటి చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు గ్రామ అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను తగలబెట్టిన సమయంలో దుర్వాసనతో కూడిన పొగ గ్రామాన్ని పట్టిపీడిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రవరం లింగస్వామి, నూతి సైదులు, అర్జున్, ఉపేందర్ రెడ్డి, బొబ్బల సుధాకర్ రెడ్డి, గుండాల నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రుణమాఫీ చేసి.. రైతు భరోసా కల్పించాలి

*చిట్యాల రూరల్, మార్చ్ 18, ప్రభాతవార్త :*



ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి రైతు భరోసా కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో సాగునీరందక ఎండిపోయిన పంట పొలాలను సీపీఎం, రైతు సంఘాల నాయకులతో కలిసి వారు పరిశీలించారు. స్థానిక రైతులను కలిసి సాగునీటి ఇబ్బందులు, ఎండిన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణతో రైతుల పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. యాసంగి పంటకు సాగునీరందక పోవడంతో ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు అప్పులు చేసి మరీ బోర్లు త్రవ్విస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని, పెట్టుబడి సాయంతో పాటు ఎండిన పంటకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షుడు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన లింగస్వామి, సాపిడి ఆంజనేయులు, మురాల అంజయ్య, శ్రీను, నర్సింహా, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ బిల్లు ఆమోదించిన పై హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**చిట్యాల మార్చి 18, ప్రభాతవార్త** ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్ర పటాలకు స్థానిక నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ల్సి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, కార్టూన్ వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, ఇబ్రహీం, జంపాల వెంకన్న లతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికారం తీసుకోవాలి





కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చందంపేట, మార్చి 18, ప్రభాత వార్త:** గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితో పాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందువల్ల ప్రతి గర్భిణీ ఆరోగ్య వంతమైన పిల్లల్ని ప్రసవించేందుకు పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసా హారం వంటి మాంసకృత్తులు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిరక్ష్యం, మూఢ నమ్మకాలు, అవగాహన లోపం, తదితర కారణాల వల్ల జిల్లాలో శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఇకపై శిశు మరణలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వారి తల్లిదండ్రులు, అత్తమామలు దృష్టి సారిస్తే ఇవి తగ్గిపోతాయని తెలిపారు. మంగళ వారం ఆమె చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇస్తున్న పౌష్టికా హారం, తదితర వివరాలను , రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని? పిల్లలు ఎంతమంది ఉన్నారని? అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ఆమె మాట్లాడుతూ నవ మాసాలు మోసి పుట్టిన పిల్లలు చనిపోతే ఆ తల్లితో పాటు, కుటుంబానికి ఎంతో వేదన మిగులుతుందని, అందువల్ల అలా జరగకుండా మంచి ఆహారం తీసుకున్నట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశు మరణాలను నివారించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారము, ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై ఈనెల 28 న మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ,క్రమం తప్పకుండా ఆస్పత్రులకు వెళ్లాలని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవద్దని, ఒకవేళ ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి అందరు విధులకు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ తదితర వివరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక ,ఆసుపత్రి ని తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆరవ ,పదవ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిల చదువుకు సంబంధించిన పలు అంశాలను పుస్తకాలు చదివించడం,ప్రశ్నలు, జావాబుల ద్వారా వారి సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడివో లక్ష్మి, వైద్యాధికారి చందూలాల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఎస్ఓ కవిత, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఆరోదించాలి

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్



**దేవరకొండ, మార్చి 18, ప్రభాతవార్త:** ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థినీ, విద్యార్థులు సంసిద్ధం అయ్యి మంచి మార్కులతో పాటు ర్యాంకులు తెచ్చుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యాఖ్యలు తీసుకురావాలని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ లు అన్నారు, మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు హాల్ టికెట్స్, పరీక్ష ప్యాడ్స్, పెన్నులను అందించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పో కుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠంశాలను నెమరు వేసుకొని పరీక్షలో వచ్చే ప్రతి ప్రశ్నకు జవాబు రాయాలని వారు విద్యార్థులకు సూచించారు, పాఠశాలలో చెప్పిన ప్రతి పాఠంశాన్ని విద్యార్థులు ఇంటి దగ్గరికి వెళ్లి మరోసారి క్షుణంగా పరిశీలించినట్లు అయితే ర్యాంకులు రావడం పెద్ద సమస్య ఏమి కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ అలీ, జఖీరా బేగం, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 18

ప్రశ్నించే వారిని నిర్భంధించడం మంచి వషయం కాదని, ప్రభుత్వ దౌర్జన్యం నశించాలని బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఇటీవలి మాజి మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ ఇచ్చిన ధర్నాకు మండల నాయకులు తరలి వెళతారన్న సమాచారంతో మంగళవారం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించి ఆపాలనుకోవడం మంచి పద్ధతి కాదని పార్టీ నాయకులు స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అరెస్టయిన వారిలో బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకటట్ గౌడ్, దుబ్బాక శ్రీధర్ యాదవ్, నడింపల్లి నరేష్, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి, లింగాల ముత్తయ్య, సత్తిరెడ్డి, నవీను, బంటు, వేణు తదితరులు ఉన్నారు.



## జగదీశ్వర్ రెడ్డకి స్వాగతం పలికిన నాయకులు



**నార్కట్‌పల్లి ప్రబాతవార్త మార్చి 18** ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తోడ్పడిన మాజీ మంత్రివర్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి అని అన్నారు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజు. మంగళవారం నార్కట్‌పల్లి మండలం వివేరా హోటల్ వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘన స్వాగతం పలికి జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కట్టంగూరు మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మాజీ ఎంపిటిసి ముత్తయ్య, పాశం సత్తిరెడ్డి తదితర నాయకులు ఉన్నారు.




## కాయలే ఆకులై.. చూపరులకు కనువిందై!



ఈ చిత్రంలో కనిపిస్తున్న చెట్టును చూస్తే ఎండిన ఆకులే ఉన్నాయి అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఆకులను మించి విరగ కాసిన కాయలు ఇవి. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి నుండి చిన్నకాపర్తి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఉన్న నెమలినార చెట్టుకు కాసే కాయలు దూరం నుంచి చూస్తే ఇలా కనిపిస్తాయి. వృక్షానికి ఆకులన్నీ రాలిపోయాయి. చెట్టు కొమ్మల నిండా గుత్తులుగా కాసిన కాయలు ఆకులను తల పిస్తున్నాయి. పచ్చదనం సంతరించుకున్న ఈచెట్టు చూపరులను ఆకట్టుకుంటోంది.

!! చిట్యాల రూరల్, ప్రభాతవార్త ప్రతినిధి

## ఓటర్ నమోదుపై సమీక్ష సమావేశం

జిల్లా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్



**నిడమనూరు ప్రభాత వార్త మార్చి18** నాగార్జునసాగర్ నియోజకవర్గ నిడమనూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఈ. ఆర్.ఓ. నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమీక్ష సమావేశంలో 01042025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డుతో అనుసంధానం కావాలి అన్నారు. పెళ్లయిన వారిని ఓటర్ లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని రాజకీయ నాయకుల సమీక్ష సమావేశంలో తెలియజేయడం జరిగింది. సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. బిఎల్ఏ లకు నాయకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు తహసిల్దార్ జె. కృష్ణయ్య, ముంగి శివ మారయ్యఎదుల్ల వినిల్ రెడ్డి, కొండేటి శ్రీను, బొల్లం రవి, ఆర్. ఐ. రాజిరెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 నుంచి 144 సెక్షన్ అమలు

ఎస్సై మునుగోటి రవీందర్

**కట్టంగూర్, మార్చి 18, ప్రభాతవార్త** 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఈనెల 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు మండల కేంద్రంలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు సాందీపని ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినందున తాసిల్దార్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ ను అమలు చేస్తామన్నారు. అందువల్ల పరీక్ష జరిగే రోజుల్లో రోడ్లపై ఎవరు ఎక్కువ సంఖ్యలో గుమికూడి ఉండరాదనిస్పష్టం చేశారు. అదేవిధంగా మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్ష జరిగే సమయం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్థానికంగా ఉన్న జిరాక్స్ దుకాణదారులు దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కొనసాగుతున్న "ఉపాధి" గ్రామ సభలు

త్రిపురారం. ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పారదర్శక నిర్వాహన కొరకు చేపడుతున్న సామాజిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. తేదీ 13 2023 నుండి 3132024 వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో సుమారు రూ 4.30 కోట్ల వ్యయంతో చేపట్టిన 390 పనులను గ్రామస్థాయి తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి వాటిపై కూలీలతో సమీక్షి ంచేందుకు ప్రజాభాగ సామ్యంతో నిర్వహించే గ్రామ సభలు పనుల పారదర్శక నిర్వహణకు దోహదపడతాయని ఏపీడి వో కున్ రెడ్డి విజయ కుమారి, ఏపీవో శ్యామల లు తెలిపారు. మండలంలోని బొర్రాయిపాలెం, అప్పలమ్మ గూడెం, కామారెడ్డి గూడెం, అల్వాల పాడ్ ల లో ఆయా పంచాయతీ కార్యదర్శులు గజ్జెల అనిత, గందె అశోక్, మాతంగి నవీన్, కొత్తపేట మంగమ్మల ఆధ్వర్యంలో



నిర్వహించిన గ్రామ సభల్లో ఆయా పనుల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు రామంజమ్మ, ఎస్. ఆంజనేయులు, ఆర్ కిరణ్ కుమార్, ఏ ఆంజనేయులు క్షేత్ర సహాయకులు కలకొండ బ్రహ్మం, ధనావత్ కస్న, కళమ్మ, తదితరులున్నారు.

# మానసిక ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

10వ తరగతి వ్యక్తి విద్యార్థులు ఈనెల 21 నుండి నిర్వహించనున్న వార్షిక పరీక్షల్లో ఎలాంటి మానసిక వత్తి డికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని నిడమనూర్ ల య న్స్ క్లబ్ అధ్యక్షులు పోలే డేవిడ్ అన్నారు. మండలంలోని నీలాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిడమనూరు లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంజన పల్లి గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు కొప్పోజు శ్రీనివాసచారి చే నీలాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్ తో కలిసి పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ మాట్లాడుతూ




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనతో పాటు, విద్యార్థులకు అల్పాహారం, పరీక్షా సామాగ్రి పంపిణీ తదితర కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి చిత్రం అశోక్, కోశాధికారి మేక సత్తిబాబు తదితరులున్నారు.

# ఆర్థిక వ్యూహాలతోనే సమాజ పురోభివృద్ధి

## గుల్బర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం

మిర్యాలగూడ. మార్చ్ 18 ప్రభాతవార్త

విద్యతో పాటు ఆర్థిక వ్యూహం తో యువత సమాజాన్ని ముందుకు నడిపించాలని గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం పేర్కొన్నారు. కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఉపేందర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన జాతీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై లోతైన చర్చలు జరపడంతో పాటు ఆర్థిక దృష్టితో కొత్త దారులను, సూత్రాలను, ఆలోచనల్ని సమర్థవంతంగా ఆవిష్కరించగలిగామని పేర్కొన్నారు. ప్రొఫెసర్ అన్నాసాగర్ మాట్లాడుతూ దృఢమైన ఆర్థిక విధానాలు మరియు వాటి ప్రభావం ప్రజలపై ఎలా ఉంటుందో, అత్యంత సమయోచిత మరియు వ్యూహాత్మక ఆర్థిక చర్చలతో




పాటు ప్రతిభావంతులైన వ్యక్తులు వారి పరిశోధనలు సమర్పించడం దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యూహాలకు నూతన దిశలను సూచించాయన్నారు. ఈ కార్యక్రమంలో సమవయకర్త డా. నరేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొని దాతలు రైస్ మిల్లర్ల సంఘ సభ్యులు రాపోలు భాస్కర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పన్ను చెల్లించని షాపులు సీజ్

## మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ మార్చి 18 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు వెళ్లి చెల్లించని దుకాణాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తూ మధ్య మంగళవారం సీజ్ చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బి. సైదానాయక్ దుకాణదారుడు సుమారు రూ.2.90లక్షలు రెండు సంవత్సరాలుగా బకాయి ఉండగా రెడ్ నోటీస్ పది రోజుల క్రితం ఇవ్వగా చెల్లించక పోవడంతో తాళలు వేసేందుకు యత్నించగా వాగ్వదానికి దిగారు. చెల్లించక పోవడంతో సీజ్ చేశారు. అదేవిధంగా సాగర్ రోడ్డులోని టాప్ షాప్ యజమాని రెండు సంవత్సరాలుగా రూ. 2,29,860లు బకాయి ఉండగా సీజ్ చేశారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని దుకాణ సముదాయంలో 6దుకాణాలు రూ.6,60,465లు బకాయి ఉండగా సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి స్వామి దేవాలయంలో సరస్వతి పూజలు

హుజూర్‌నగర్ రూరల్,మార్చి18,ప్రభాతవార్త:



మండలంలోని గోపాలపురం లోని శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సరస్వతి పూజలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి వారికి మాన్యుసూక్తం తో అభిషేకం,గంధసింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు. మరో రెండు రోజుల్లో పదవతరగతి బోర్డు పరీక్షలు ప్రారంభం కానుండటంతో ఎక్సామ్ కు సిద్దమవుతున్న విద్యార్థులు స్వామి వారిని దర్శించుకొని దేవాలయంలో సరస్వతి పూజలు నిర్వహించారు.అర్చకులు అలహరి నరసింహాచార్యులు భక్తులకు గోత్రనామాలతో అర్చనలు విశేషంగా జరిపించారు.ప్రసాద నివేదన అనంతరం భక్తులకు నీరాజనమంత్రపుష్పం గావించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, మూడుంబై అన్వేష కుమారాచార్యులు,భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఘనంగా వీడ్కోలు సంబరాలు

త్రిపురారం. ప్రభాతవార్త:



మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల కు 9వ తరగతి విద్యార్థులు ఏరా ్పటుచేసిన వీడ్కోలు సంద ర్భంగా బాల్యంలో పాఠశాల జీవితం, అందులో వారి మధ్య గలసాన్నిహిత్యాన్ని, స్నేహాన్ని గుర్తుగా పరస్పరం భావోద్వేగాలతో కూడుకున్న ప్రేమానురాగాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి మాట్లాడుతూ మళ్లీ తిరిగి రాదని, విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని జీవితంలో స్థిరపడేలా మంచి కోర్సులను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాట లతో పాటు వారు చేసిన నృత్యాలు పాల్గొని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య, నర్సింహస్వామి, లక్ష్మి ్మ, మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్ విజయలక్ష్మి ్మ, ఝాన్సీ నరేందర్, లలిత, నీలిమ, రాము, విజయలక్ష్మి ్మ తదితరులున్నారు.

# ఆత్మవిశ్వాస మే అతని విజయ రహస్యం

మిర్యాలగూడ. మార్చి 18 ప్రభాతవార్త



క్రమశిక్షణ, పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతోనే ఆయన రాసిన పోటీ పరీక్షలు అన్నిటిలో విజయం సాధించి ప్రభుత్వ కొలువులను సొంతం చేసుకు ంటున్నాడు. మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన కంచుగంట్ల మల్లయ్య రామకోటమ్మ ల చిన్న కుమారుడైన విశ్వాస్ చిన్నతనంలోనే చదువులో చుం ుకుగా ఉండేవాడు. సొంత గ్రామంలోని పాఠశాల విద్యాభ్యాసం సాగించి మంచి మార్కు మార్కులు సాధించిన ఆయన అదే ఉత్సాహము తల్లిదండ్రులకు ప్రోత్సహం తో ప్రభుత్వం విడుదల చేసిన వివిధ నోటిఫికేషన్లలో దరఖాస్తు చేసుకొని ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక కార్యాచరణతో రూపొందించుకున్న నోట్స్ ప్రకారంగా ఆయా పరీక్షలకు సన్నద్ధమై గురుకులజూనియర్ కళాశాల లెక్చరర్ గా, గురుకుల ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ గా ఉద్యోగాలు సాధించాడు. బైరాగి గూడెం లోని నిశి త క్యాంపస్ లో గురుకుల లెక్చరర్ గా పనిచేస్తుండగా ఇటీవల విడుదలైనఫలితాలలో ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూ నియర్ లెక్చరర్గా ఉద్యోగానికి ఎంపికై కొలువులో చేరాడు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభను గుర్తించిన గ్రామస్తులు,కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

మద్దిరాల /మార్చి 18 :ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ బిసి కులగనన 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచిన సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్కలా అవిల్లమల్లు ఆధ్వర్యంలో మంగళవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న,మార్త కృష్ణమూర్తి పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సురేష్, శ్యామ్ రెడ్డి శ్రీశైలం లింగయ్య వెంకటరెడ్డి అమృతమల్ అంజయ్య సుధాకర్ రెడ్డి రవి కాశయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ సాధనకు బీసీ సాధన సమితి మద్దతు



*నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త*

ఎస్ సి ఏ,బి,సి,డి వర్గీకరణ సాధనకు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతునిస్తుందనిబీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు.మంగళవారం నేరేడుచర్ల లో ఎం అర్ పి ఎస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతూ.గత మూడు దశాబ్దాలుగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న పోరాటం విజయాల అంచుకు చేరిందన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో బిల్లుకు ఆమోదముద్ర వేసి కేంద్రానికి పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అటు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఇటు ఎంఆర్పిఎస్ ఎ,బి,సి,డి, బిల్లు ఒకే సమావేశంలో ఆమోద ముద్ర పడటం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల విజయంగా భావిస్తున్నామని ఆనందం వెలిబుచ్చారు.గత ఎనిమిది దశాబ్దాలుగా మాదిగలు వివక్షతకు అణచివేతకు గురవుతున్నారని, విసిగి వేసారిన మాదిగలు ఉద్యమ బాట పట్టి విజయం సాధించారని, ఎమ్మార్పీఎస్ సాధించే విజయాలను అన్ని ఉద్యమపార్టీలు గమనంలోకి తీసుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి పోరాటం చేయాలని సూచించారు.దీక్షా శిబిరం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి ఉపేందర్, యల్ నాగార్జున నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య పట్టణ ఉపాధ్యక్షుడు వెంకన్న , ఆవిరెళ్ళ గురవయ్య ప్రభాకర్, పాల్వాయి సుదర్శన్, పవన్, సందీప్, నవీన్ పాల్వాయి ఉదయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలి..



*చింతలపాలెం ప్రభాతవార్త*

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజములో భావి భారత పౌరులుగా ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ నగేష్ రాథోడ్ అన్నారు.. మంగళవారం మండలంలోని తమ్మవరం జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నక్కగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు తోట శ్రవణ్ పరీక్షా సామగ్రిని , మెటీరియల్స్ ను అందిం చడం పట్ల నగేష్ రాథోడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థిని , విద్యార్థులు వార్షిక పరీక్షల్లో చాలా బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఎటువంటి భయం లేకుండా పరీక్షలు చాలా బాగా రాసి ఉత్తీర్ణులు కావాలన్నారు.. మంచిగా చదివి జీవితంలో ఉన్నత స్థానం పొందాలంటే ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండాలని సూచించారు.. ఉన్నత స్థానాలను అధిరోహించి,!!!కృషి చేసి తల్లి దండ్రులకు, గ్రామానికి కీర్తి , ప్రతిష్టలు సాధించాలన్నారు.. చెడు వ్యసనలకు , సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి సమాజం లో బాధ్యత కలిగిన పౌరులు గా ఎదగాలని సూచిస్తూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు..ఈ కార్యక్రమంలో. నాయకులు భూక్యా నాగు నాయక్,, నక్కగూడెం మాజీ ఉపసర్పంచ్ కందిబండ నరేష్, కొమ్మనబోయిన నాగరాజు, భూక్య నాగేంద్ర బాబు, దొంగరి పాపారావు,శేఖర్, చిట్టి బాబు, చెంచాయా, గోపి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పెన్షనర్ల క్రీడల్లో హుజూర్ నగర్ వాసులకు బహుమతులు



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా కోదాడలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో హుజూర్ నగర్ కు చెందిన పలువురు క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బహుమతులు లభించాయి. క్యారమ్స్ లో రాష్ట్రస్థాయిలో హుజూర్ నగర్ కు చెందిన వర్ర వెంకట్ రెడ్డి, కోదాడకు చెందిన నరసింహారావు లకు ప్రథమ బహుమతి లభించింది. అలాగే చెస్ పోటీలో పారుపల్లి చంద్ర శేఖర్ కు మూడవ బహుమతి లభించింది. సాంస్కృతిక విభా గంలో ఏకపాత్రభినయం పోటీలో ధర్మూరి వెంకటేశ్వర్లకు ప్రథమ బహుమతి, కవితల పోటీలో నందిగామ రత్నకుమార్ కు తృతీయ బహుమతి పొందారు. ఈ క్రీడా పోటీల్లో వీరంతా సూర్యాపేట జిల్లా తరఫున ప్రాతి నిధ్యం వహించారు. రాష్ట్రస్థాయి లో నిర్వహించిన ఈ పోటీల్లో హుజూర్ నగర్ పెన్షనర్ లకు నాలుగు బహుమతులు లభించడం పట్ల హుజూర్ నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నా సోమ య్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డిలు హర్షం చేశారు. విజే తలకు నూతనంగా టీచర్ ఎమ్మెల్సీగా ఎంపికైన శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రావె ళ్ళ సీతారామయ్యలు బహుమ తి ప్రధానం చేశారు.

## బి ఆర్ ఎస్ నేతల ముందస్తు అరెస్టు

*నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త*



అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో పాల్గొనకుండా పలువురు బిఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు రాపోలు నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతుంది ప్రజాపాలన కాదని నిర్బంధ పాలన అని విమర్శించారు. ఎంతమందిని ఎన్నిసార్లు అరెస్టు చేసినా కాంగ్రెస్ హామీల మీద, అక్రమాల మీద పోరాటం ఆగదని స్పష్టం చేశారు.అరెస్ట్ అయిన వారిలో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు,మాజీ కౌన్సిలర్ సాయి,ఇంజమూరి రాజేష్,మహమ్మద్ హుస్సేన్ బాయ్,మహమ్మద్ అప్సర్,బాషా నాయక్ లు ఉన్నారు.

## 9వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాత వార్త :*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిత్రాల నాగయ్య మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్ష లైన గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 పోటీ పరీక్షల ఫలితాల నిలిపివేసి వర్గీకరణ పూర్తయిన తర్వాతనే నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో హుజూర నగర్ పట్టణ ప్రధా న కార్యదర్శి మంద నాగరాజు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వ ర్లు, అంబేద్కర్ యువజన సం ఘం అధ్య క్షులు మీసాల శరత్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద వెంకటేశ్వర్లు, కోశాధికారి సోమ పంగు రవీంద్ర. గుండె పంగు బాబు, మేళ్లచెరువు సురేష్, కస్తాల దీల్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## 24 న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త*



ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకుఈనెల 24న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు, ఆయన మంగళవారం నేరేడుచర్లలో ఆటో కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ రవాణా రంగాన్ని రక్షి ంచుకోవడానికి కార్మికుల సమస్యలు పరిష్కారానికి చలో పార్లమెంటుకు ఆల్ ఇండియా లో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐఆర్టియు డబ్ల్యూ ఎఫ్ కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందని రవాణా రంగ కార్మికులు ఆటో కారు డీసీఎం లారీ ట్రాలీ మినీ టి సి యం టాటా ఏసీ ట్రాక్టర్స్ అంబులెన్స్ స్కూల్ బస్సు ట్రక్కు ప్రోక్లైజర్ వరి కోత మిషన్ జెసిబి బోర్ బండి అద్దె ఆర్టిసి బస్సు డ్రైవర్లు క్లీనర్లు మెకానికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం సామాజిక సంక్షేమ చట్టం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, ఆటో కార్మికులకు ఆటో అడ్డాలో ఆటో స్టాండ్ లో ఏర్పాటు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి , మండల ఆటో యూనియన్ అధ్యక్షులు శంబి రెడ్డి డి శ్రీను హుస్సేన్ జొన్నలగడ్డ వెంకన్న ఏసు పాదం మట్టయ్య శ్రీనివాస చారి రచ్చ నాయక్ వీరబాబు సతీష్ శంకర్ పొనుగోటి శ్రీనివాసరావు లింగయ్య ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు

## కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయండి

*నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త*



ఈనెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను జయప్రదం చేయాలని టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్దసైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యు లు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## సీసీ రోడ్డు డ్రైనేజ్ పనులు ప్రారంభం



*నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలో రూ 20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహీం ప్రారంభించారు. నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహాయ సహకారాలతో రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్ఆర్జిఎస్ నుండి నిధులు మంజూరీ చేయించగా పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు , సత్తార్ , వెంకయ్య , చాంద్నియా , అజీద్ , మామిడి శ్రీను , గోపి , సైదులు , వెంకటేశ్వర్లు , విజయ్ , గఫర్ , నహీం , ఈశ్వర్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి




తుర్కపల్లి, మార్చ్ 18 ప్రభాతవార్త

కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి అని మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కె .సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉండాలన్నారు, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, మంచి ఫలితాలను సాధించి జిల్లాను అగ్రస్థానం లో ఉంచాలన్నారు. వివిధ క్రీడ, సైన్స్ ఫెయిర్ జిల్లా, రాష్ట్ర, జాతియ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ అంబటి శోభారాణి వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా రమణి సతీష్,మహేష్, నవీన్,సునీత,కార్తీక్,సత్య సిద్ధార్థనీ, సంగీత, చంద్ర రెడ్డి,నవనీత,మధు,సరిత,సునీల్,శివ రంజని,అరవింద్, రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు




## బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్‌కు సన్మానం



రాజాపేట, మార్చి 18 ప్రభాతవార్త

బిజెపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఊట్కూరు అశోక్ గౌడ్ ను సొంత గ్రామమైన, మండలమైన రాజపేట మండల ముస్లిం మైనార్టీలు మంగళవారం మసీదు సమీపంలో శాలువా, పూలమాలలతో సత్కరించి మిఠాయి తినిపించారు. సొంత మండలం అయిన రాజపేట వాసి బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజపేట మండలం ముస్లిం మైనారిటీల సంఘం అధ్యక్షులు తయ్యాబలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తయ్యాబలి, సలావుద్దీన్, శ్యామ్యాజ్, ఉస్మాన్, అస్సు, జహంగీర్, తాకీర్, కలీం, అహ్మద్, జాంగిర్, ఖాజా రాజపేట మండల పట్టణ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## అంజయ్య స్వామికి పరామర్శ

రాజాపేట, మార్చి 18 ప్రభాతవా ర్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కైలాసరం రేణుక ఎల్లమ్మ దేవాలయం అర్చక స్వామి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామీని మంగళవారం పలువురు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అంజయ్య స్వామి గాయపడగా ఆరోగ్య పరిస్థితులను తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పలువు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గాయపడిన సందర్భంగా ఐవిఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వాణిజ్య కమిటీ అధ్యక్షులు కూకటపు చంద్రశేఖర్, వాసవి క్లబ్ భువనగిరి జోన్ చైర్మన్ ఆకుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేరు ఉపేందర్, ఐవీఎఫ్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల రమేష్, బిజ్జాల విశ్వనాథం,ఆలేరు,ఉప్పుగల్ల శ్రీనివాస్,యాదగిరిగుట్ట,తదితరులు నేరుగా పరామర్శించిన వారిలో వున్నారు.

## ఓటర్ల జాబితా పై అఖిలపక్ష నాయకులతో సమావేశం

రాజాపేట, మార్చి 18 ప్రభాతవార్త



ఔరాజపేట మండలం అఖిలపక్ష నాయకులతో మంగళవారం ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఓటర్ల జాబితా నమోదు విషయంలో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 30 వరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట మండల వాసులు ఓటు బదిలీ విషయంలో నిబంధనల ప్రకారమే బదిలీ చేయాలని, గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో మండలంలో ఓటు వేసిన వారే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, దాచేపల్లి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్ తదితరులున్నారు.

## రేణుశ్రీ అభినందించిన మంత్రి పొన్నం

రాజపేట మార్చి 18 ప్రభాతవార్త



రాజపేట మండలం వాసులు సామల సురేష్‌వాణి ల కుమార్తె సామల రేణుశ్రీ సోమవారం సాయంత్రం హైదరాబాదు శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి సందర్భంగా శిల్పారామం లో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలో పేరిణి నృత్యం నిర్వహించినారు. ఈ నృత్య ప్రదర్శనలో రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది. అలరించింది. ఈ సందర్భంగా రేణుశ్రీ పేరిణి నృత్యానికి అకర్షితులైన మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ పలువురు ప్రముఖులు అభినందించినారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ పేరుమాండ్ల సంతోష్ కుమార్. రేణుశ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి లు, వై వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ కి పలువురు ప్రముఖులు స్నేహితులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపింది.

## అధికార పార్టీ బలంతో దౌర్జన్యం



రాజపేట,మార్చి 18 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మహిళ రైతు వగల కళ్యాణి శివకుమార్ తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండతో తన వ్యవసాయ భూమిని అన్యాయంగా దౌర్జన్యం చేస్తూ గొల్లన ఐలయ్య అనే వ్యక్తి కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని న్యాయం చేయాలని కోరుతూ మీడియా ద్వారా అధికారులను మొరపెట్టుకున్నారు. దూది వెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని అయితే 74, 75 సర్వే నెంబర్ లో కొలిపాక రమేష్ దగ్గర నుండి కొనుగోలు చేసిన ఎకరం భూమి ని అకారణంగా కబ్జా చేస్తూ కడీలు పాతుతున్నాడని అదేమిటని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి పాల్పడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండతో ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై గొల్లెన ఐలయ్యను వివరణ కోరగా తనకు సంబంధించిన వ్యవసాయ భూమిలోనే హద్దులు పాతుకుంటున్నట్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

రాజాపేట మార్చి 18 ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వడంతో మండల టిఆర్ఎస్ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ను మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదిక అయిన ఓయూలో విద్యార్థులు నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయమని, .ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి దొడ్డి దారిన రావచ్చు, కానీ ఓయూ విద్యార్థులు విద్య, నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్పా అన్నారు. ఓయూ విద్యార్థులు అలాంటి విద్యార్థులను స్వేచ్ఛ హరించే సర్క్యూలర్ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకో లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపటాల్సి ఉంటుందని పల్లె సంతోష్ హెచ్చరించారు.

## ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

..ఆలేరు మార్చి 18 ప్రభాతవార్త



ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్ యూత్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో యూత్ నాయకులు మార్ల సాయి,ఎండీ ఫయాజ్, సోషల్ మీడియా కన్వీనర్ జమాల్, బాసాని ప్రశాంత్, టింకూ పాల్గొన్నారు.

## డ్రగ్స్ లేని సమాజాన్ని సృష్టిద్దాం.




ఆలేరు, మార్చి 18 ప్రభాతవార్త

డ్రగ్స్ లేని సమాజాన్ని సృష్టిద్దాం యువత భవిష్యత్తును నిర్మిద్దామని, ఆలోచనను ఆచరణలో పెట్టాలనే దేశంలో భాగంగా ముందడుగు వేస్తున్న సమస్త జనని స్వచ్ఛంద సేవా సంస్థ అని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అనేక రకాలైన మాదకద్రవ్యాల వలన పెడదారి పడుతున్న యువతకు సన్మార్గంలో నడిపించుకునేలా అవగాహన కల్పిస్తూ జననీ స్వచ్ఛంద సేవా సంస్థ అందరికీ ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. అనంతరం విఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప మాట్లాడుతూ యువత పట్ల విద్యార్థుల పట్ల ఈ సంస్థ తీసుకున్న చర్యలు అవగాహన కార్యక్రమాలు ఇలానే కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మైదం భాస్కర్, కన్వీనర్ కుంతవత్ కమలాకర్, జూకంటి సైదులు, ఆలేటి శ్రీకాంత్, పాల్గొన్నారు

## ఘనంగా ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం..



.ఆలేరు మార్చి 18 ప్రభాతవార్త

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం సుంకరి భారతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నా చిన్ననాటి స్నేహితుల కలయికలతో కొన్ని కోట్లు వేచించిన దొరకని సంతోషం ఈరోజు దక్కిందని అన్నారు. అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఆటలు పాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమం లో తోలుపునిరి రామచంద్రం, వాసుదేవరాజు, రఘుపతి, ఆవుల శోభారాణి, బి. వరలక్ష్మి ్మ, సువర్ణ, జాలపు కవిత, వరలక్ష్మి ్మ, రేణుక, రాజా, రాములమ్మ, ఇష్టర్ రాణ్ణి, గారగమని, విజయ, ఇందిరా, రాణ్ణి, ఉమారాణి, అంజమ్మ, నీలా కవిత, వనజ, అశ్విని, కే. నవనీత,సిద్దిలక్ష్మి ్మ, రాణి, స్వరూప, కే. ఉపేంద్ర, లక్ష్మి ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆరే సంక్షేమ సంఘం

*. తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త.*

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన ఎల్సోజు చామంతి నరేష్ ను మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాసంపల్లి మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బన్వరి నర్సయ్య, తిరుమలగిరి గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నూరి వెంకటేశ్వర్లు,



ప్రధాన కార్యదర్శి బాష్పాల మధు, భూతాల రాంబాబు, శంకర్, మహేష్, నర్సింహా స్వామి, బాషి, దునుకునాల నర్సింహా స్వామి సావాని సోమేశ్, భక్తపురి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

*తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త.*

ఈనెల 20న జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్న ముఖ్య కార్యకర్తల సమావేశం ఏప్రిల్ 27న వరంగల్ లో బి అర్ ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం నిర్వహిస్తున్న ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో ఏర్పాటుచేసిన బి అర్ ఎస్. పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెటీఆర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారని మొదటగా 20 న సూర్యపేట జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్ కుమార్, జిల్లా నాయకులు



దూపటి రవి, నరోత్తం రెడ్డి, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, షకీల్ పాషా, రవీందర్, మొడేపు సురేందర్, యాకుబ్ నాయక్, బర్ల ఎంకన్న, కందుకూరి బాబు, కోటగిరి నరేష్, దయా యాదవ్, నాగరాజు, మల్లయ్య, రమేష్, భూతం రవి, దేవా, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎం పి టి సి లు, బి అర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదవాలి

*. తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉన్నప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు వస్తుందని చెప్పారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారంగా పదివేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు దామేర శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఐ శాంతయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్

*తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఏమోజు రవీందర్ ను ఎన్నికైన సందర్భంగా వారికి మరియు ఏమోజు మధు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వారి ఇరువురుని శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్లు ఎండి షకీల్ పాషా శ్రీ యాకుబ్ పాషా మాజీ మార్కెట్ డైరెక్టర్ వేల్పుల లింగయ్య కందుకూరు బాబు చిలుకల లింగయ్య బేతు లింగయ్య విజయ్ కుమార్ ఏమోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన,వీడ్కోలు సమావేశం

*తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామం ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన, వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రిగా ఎర్రగోళ్ళ నితిన్, ఎమ్మెల్యేగా చెరుకు శృతి, కలెక్టర్గా బి ప్రార్థన, డి. ఇ.ఓ గా జేరిపోతుల సింధు, ఎంఈఓగా బాస్మల దిలీప్, ప్రధానోపాధ్యాయురాలుగా భాష్పాల మల్లీశ్వరి, ఏ ఏ పీ సి చైర్మన్గా జంపాల హిందూ, వివిధ ఉపాధ్యాయ పదవులకు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి వెంకటేశ్వర్లు, వీరన్న, వెంకటి, సైదులు, రఘుపతి, రాజు, నాగయ్య పీఈటి వెంకన్న విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన బీసీ సంఘం నాయకులు.

*తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త*

అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘం నాయకులు కోలా రమేష్ కలిసి అభినందనల తెలియజేశారు బీసీ రిజర్వేషన్ శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నాయకులు .



# సీ ఎం అర్. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణ

*తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో ఇద్దరు వ్యక్తులకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చేక్కులను మంగళవారం అందజేశారు. వెలిశాల గ్రామానికి చెందిన గౌడిచర్ల మంజుల రూ.21,000.లుఏపూరి ధనమ్మ రూ.19,000 లను శాసనసభ్యులు మందుల సామేలు సహకారం తో కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి వీరారెడ్డి, మొరిగాడు దుల వెంకన్న, ఏపూరి వెంకన్న, ఏపూరి యాకన్న, గిలకత్తుల వెంకన్న, చిలుకల శ్రీశైలం, బొమ్మెర యాకన్నా గౌడ్, ఆకుల రమేష్ గౌడ్, గౌడిచర్ల చిన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

*తుంగతుర్తి.మార్చి 18. ప్రభాతవా*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేసి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేసి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై పోరు బాటలో భాగంగా వివిధ గ్రామాలలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలలో రేషన్ కార్డులు. పెన్షన్లు. మహాలక్ష్మి ్మ పథకం ద్వారా మహిళలకు 2500. గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయల సబ్సిడీ. రైతు భరోసా. సన్న వోడ్లకు 500 రూపాయల బోనస్ లాంటివి లేక ప్రజలు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటిని అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. తుంగతుర్తి ప్రాంతంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా వారబందీ ప్రకారం నీళ్లు అందిస్తామని చెప్పడం ద్వారా అనేకమంది రైతులు వరి వేసుకోవడం జరిగిందని ఎస్సారెస్పీ నీళ్లు సరిగా రాక పంట పొలాలు పూర్తిగా ఎండిపోయినందున సర్వే చేయించి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ. మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్. దేవరాజు. ముత్తయ్య. బోనాల వెంకన్న. ఉప్పల సోమయ్య. గడ్డం ఎల్లయ్య. సులేమాన్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## పార్టీలో వర్గ విభేదాలు, హత్యకు గురైన

### మిర్యాల మాజీ సర్పంచ్ చక్రయ్య.

### .పోలీసు పహారాలో మెంచు చక్రయ్య అంత్యక్రియలు.

*.నూతనకల్.. మార్చి 18 ప్రభాతవార్త*

..పార్టీలో విభేదాలు, ఆధిపత్యపోరులో హత్యకు గురైన మిర్యాల మాజీ సర్పంచ్ అంత్యక్రియలు మంగళవారం పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించారు.సోమవారం వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గరికి వెళ్లిన చక్రయ్య పై ప్రత్యర్థులు దాడి చేయడంతో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ చక్రయ్య మృతి చెందిన సంఘటన విధితమే.కాగా చక్రయ్య మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో పోలీస్ బందోబస్తు,కార్యకర్తల, అభిమానుల నడుమ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పార్థివదేహాన్ని మండల కేంద్రం నుండి తరలిస్తుండగా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచాలు కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చిన్ననెమిల ఎక్స్ రోడ్ వద్ద 365 జాతీయ రహదారిపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలని రాస్తారోకో చేపట్టారు. అనంతరం మిర్యాల గ్రామానికి చేరుకుని



గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.గ్రామస్తులు,పలు గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానుల దర్శన అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు.నిందితులు మృతుని వర్గీయులపై దాడి చేయకుండా పోలీసులు భారీగా మోహరించి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ బందోబస్తులో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ జనార్దన్ రెడ్డి,సూర్యాపేట డిఎస్పి జి.రవి,కోదాడ డిఎస్పి, తుంగతుర్తి సీఐ డీ శ్రీను, తిరుమలగిరి సూర్యాపేట నాగారం సిఐలు స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్,మద్దిరాల, తుంగతుర్తి,తిరుమలగిరి, నాగారం ఎస్సైలు, ప్రత్యేక బలగాలు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏ జి పి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జ్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులలో నూతన ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ) గా నియమితులైన ఎండి



షఫీ ఉల్లా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, మ్యాజిస్ట్రేట్ తేజస్ నందాలాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పూలబోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా మ్యాజిస్ట్రేట్ తేజస్ నందాలాల్ పవార్ మాట్లాడుతూ కోర్టులో సివిల్ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వానికి కక్ష దారులకు మధ్యవర్తిగా ఉంటూ భూ సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో సూర్యాపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి దప్పుకు మల్లయ్య, సీనియర్ న్యాయవాది సీనేపల్లి సోమేశ్వర్, జూనియర్ న్యాయవాది పల్లా పరమేష్ లు ఉన్నారు.

## సిపిఎస్ రద్దుకు కృషి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సూర్యాపేట రూరల్: ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని ఖమ్మం నల్లగొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసినట్లు గుర్తు చేశారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి అమలుపరిచే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ఎండాకాలం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. తన ఎన్నిక కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు ఎల్లవేళలా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొలికొండ కోటయ్య, పప్పుల వీరబాబు, రాష్ట్ర నాయకులు



కందుకూరి శివశంకర్, గుగులోతు తావూరియా, కట్కూరు మధుసూదన్ రెడ్డి, గోదేసు దయాకర్, మేకల రాజశేఖర్, అల్లాడి సత్యనారాయణ, వల్లెం శంకర్ ప్రసాద్, షేక్ బషీర్, తంగళ్ళ వాసుదేవ రెడ్డి, అశోక్ రెడ్డి, గంజి శంకర్, నల్ల శ్రీనివాస్, చల్ల ప్రభాకర్ రెడ్డి, గుణగంటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, లింగారావు, కిరణ్, సుధాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర, మహదేవ నామేశ్వరస్వామి దేవాలయాల్లో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

## గండ్ల చెరువు తూము నుండి వృధాగా పోతున్న నీళ్లు

*మోతె మార్చి 18 ప్రభాత వార్త*



.మండల లోని విభలాపురం గ్రామ పరిధిలోని ఉన్న గండ్ల చెరువు తూము ను గుర్తు తెలియని వ్యక్తులు తీయడంతో నీరు వృధాగా పోతుంది. దీంతో చెరువులో ఉన్న నీరు తగ్గిపోవడంతో వేసవిలో నీటి ఎద్దడి నెలకొనే పరిస్థితి ఉందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువులో నీరు సమృద్ధిగా ఉంటేనే చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలలో భూగర్భజలాలు ఉంటాయని, తూము తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపొయ్యే ప్రమాదం ఉందని, వేసవిలో తాగునీరుతో పాటు, పశువులకి నీటి కొరత ఏర్పడుతుందని, కావున తూము తీసిన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి

### ఎండిన వరి పంటకు పరిహారము అందించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగాన్ని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ అమలు చేసి, రైతు భరోసా అందించాలని కోరారు. రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు రాకపోవడంతో అనేక గ్రామాలలో వేలాది వరి పొలాలు ఎండిపోయాయని



ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు గ్రామాలలో తిరిగి ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ తారీకు జరిగే బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

*మద్దిరాల/ మార్చి 18 :ప్రబాతవార్త:*



మార్చి 20వ తారీకున జరిగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు రజాక్ విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 20వ తారీకున జరిగే బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు ఇట్టి సమావేశానికి మండల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ వైఎస్ ఎంపిపి బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి,వడ్డానం మధుసూదన్, రేస్ వెంకన్న, పాతూరి లింగారెడ్డి, ఎంకన్న, దామర్ల వెంకన్న, భూతం మల్లయ్య భానోత్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు వల్ల ఎండుతున్న వరి

*తుంగతుర్తి మార్చి 18 ప్రభాతవార్త,*

కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కృత్రిమ కరువు వల్ల తుంగతుర్తి ప్రాంతం లో యాసంగి వరి పొలాలాన్ని ఎండి పోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఎండి పోయిన పంటపొలాలను బిఆర్ఎస్ పార్టీమండల బృందం పరిశీలించి నాఅనంతరం ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి లో కృతజ్ఞతసభకు హాజరైన రాష్ట్ర మంత్రులకు. ల్పీ లకు. ల్పీ లకు ఈ ప్రాంత రైతాంగం యొక్క గోడు వినపడలేదా అని అన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకువ ార్ రెడీలురైతులకు భరోసా ఇచ్చే ఏ ఒక్క ప్రకటన చేయలేదు అని అన్నారు. ప్రజల కిచ్చిన హామీలు రైతు భరోసా. రుణ మాఫీ. మహిళలకు మహాలక్ష్మి ్మ పథకం ద్వారా 2500. సన్నదాన్యానికి బోనస్. ఇవేవి మాట్లాడకుండా మంత్రులు వెళ్ళారని ఏద్దేవా చేశారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాౡ్బ నాయకులు గుండాగానీ రాములుగౌడ్. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి దొంగరి శ్రీనివాస్. మండల నాయకులు తునికి సాయిలు. గాజుల యాదగిరి. గోపగాని రమేష్. మల్యాలా రాములు గుగులోతు రవి. కదారి దాసు. టౌన్ అధ్యక్షులు.గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న. లతిబ్.విజయ్.. ఆకారపు భాస్కర్ బోయిని భాస్కర్. బోయిని కొమరయ్య. తదితరులు పాల్గొన్నారు.



# పూర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*భువనగిరి రూరల్ మార్చి 18 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షిణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు జ్యోషి పవన్ కుమార్ శర్మ సుదర్శన హోమం విశిష్టతను వివరించారు. స్వాతి నక్షత్రం నుండి సుదర్శన హోమం ప్రారంభించినట్టు తెలియజేస్తూ ఇకపై ప్రతి నెల వచ్చే స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ, సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతి నక్షత్రం రోజున స్వామి వారిని దర్శించుకొని అన్న ప్రసాద వితరణ



చేస్తే భక్తులు ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తులు నమ్మకంతో అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. సుదర్శన హోమంలో పాల్గొనే దంపతులు పేరు నమోదు చేసుకోవాలని ఆలయ చైర్మన్ రవి సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

*గుండాల మార్చి 18 ప్రభాతవార్త :*

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని నీడ్ ఎన్జీవో సంస్థ జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం అన్నారు .మంగళవారం ఆయన గుండాల మండలం తుర్కల శాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో పురుషులతో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండడం అభినందనీయమని ఆయన కొనియాడారు .ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సామాజిక కార్యకర్త కునగల్ల మల్లేశం అధ్యక్షత వహించారు .మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత,గుండాల



మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి ,డా.మధు , డా. కృష్ణ లావణ్య సఖి సెంటర్ బోనగిరి సిఏ లావణ్య, యాకపాషా కేజీబీవీ ఎస్ ఓ విజయలక్ష్మి ,ఐసిడిఎస్ టీచర్లు, గంగభవాని , శ్యామల ,ఆశ వర్కర్లు లక్ష్మి , సరిత, మల్లేశ్వరి ,, నాయకులు ఇమ్మడి దశరథ ఎంపిటిసి కోర్త నరేష్,మాజీ ఉప సర్పంచ్ కునగ ల్లఎల్లయ్య, కునగళ్ళ మైసయ్య , గడ్డం దయాకర్, చేడ నాగయ్య , పి ఎల్ వి మోలానా ,మహిళా సమాఖ్య ప్రతినిధి కోమటి సోనీ, స్వరూప తదితరులు పాల్గొనగా సుమారుగా 250 మహిళలను ఘనంగా సన్మానించారు .

# మెరుగైన ఫలితాలు సాధించాలి ఉన్నత స్థాయికి ఎదగాలి

## టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్ష లో ప్రథమ స్థానం లో ఉంచాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇమాంపేట కేజీబివి లో సువేన్ ఫార్మాసి కంపెనీ ద్వారా షటిల్ కోర్ట్,వాలీబాల్ కోర్ట్, పరీక్ష ప్యాడ్ లు, పెన్ లు, నోట్ బుక్స్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విద్యార్థులకి అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా తేజస్ నంద్ లాల్ పవార్ విధులు నిర్వహించినప్పటి నుండి విద్య శాఖ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాలలో ఎ చిన్న సమస్య దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నారని మీరు మా జిల్లా అభివృద్ధి కోసం చాలా కష్టపడుతున్నారని అభినందించారు.నేను గతంలో ఈ పాఠశాలకి వచ్చినప్పుడు వాటర్ ట్యాంక్ లేకపోతే బకెట్ లో నీరు తీసుకొని వాడుకుంటున్నాం అని ఏడుస్తూ విద్యార్థులు చెప్పటంతో చాలా బాధ కల్గిందని వెంటనే పాఠశాలని దత్తత తీసుకొని వాటర్ ట్యాంక్, డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశామని ఇప్పుడు స్కూల్ చూస్తుంటే నాకు ఈ పాఠశాలలో చదవాలనిపిస్తుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ఐదు పాఠశాలలు దత్తత్తు తీసుకొని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అలాగే సువేన్ ఫార్మాసి కంపెనీ వారు 10 లక్షల రూపాయలతో షటిల్, వాలీబాల్, కోకో గ్రౌండ్ లను ఏర్పాటు



చేసారని, ల్యాబ్ ఇన్ సైన్స్ ఏర్పాటు చేసారని స్ప్రెడ్ ఇంటర్ నేషనల్ సంస్థ తరుపున వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంక్ వచ్చిన వారికి 6000,రెండవ ర్యాంక్ వచ్చిన వారికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని, విద్యార్థులకి అడ్వాన్స్ గా పదవ తరగతి క్లాస్ లు నిర్వహిస్తామని ప్రకటించారు. పాఠశాలకి కొత్త బిల్డింగ్ కోరకు ప్రతిపాదనలు పంపించామని వచ్చే సంవత్సరం నాటికి నూతన బిల్డింగ్ నిర్మిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు అని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని చేరుకునేందుకు కష్టపడి చదవి జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు.వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్షలలో పాఠశాల విద్యార్థులు బాగా చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఐ. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, సువెన్ ఫార్మా కంపెనీ అధికారులు రమేష్ బాబు,మూర్తి,కేజీబివి ప్రిన్సిపల్ నారాయణమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయునీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించాలి

## -ఒన్‌టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*



అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం ఒన్‌టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఎం అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాగౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ చాలా మందికి ఇండ్లు, పెన్షన్, రేషన్‌కార్డులు ఇప్పటి వరకు రాలేదన్నారు. కాలనీలో వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం పేరుకపోయి కాలనీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, దీంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు.ఇరుకైన ఇండ్లలో కాలం వెళ్లదీస్తున్నారని, వెంటనే పేదలకు సొంత ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకురాలు మనుల అరుణ, గోవర్ధనా, శాఖ కార్యదర్శి ఏసు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలను శ్రద్ధగా పెంచాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు మార్చి 18 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల పెద్ద నర్సరీని, గ్రామస్థాయి పల్లె ప్రకృతి వనమును, మండలస్థాయి పల్లె ప్రకృతివనమును, హరితహారం మొక్కలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున నర్సరీ లకు, పల్లె ప్రకృతివనములకు, హరితహారం మొక్కలకు సరిపడా నీరు శ్రద్ధగాపోయాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల కొష్టాల నిర్మాణములు పూర్తి చేయాలి

*మేళ్లచెరువు మార్చి 18 ప్రభాతవార్త*



మండలంలోని హేమ్లతండాలో మంగళవారం ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల కొష్టాలను ఏపివో కన్నెకంటి శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపివో మాట్లాడుతూ వారం రోజుల్లోపులో పశువుల కొష్టాల నిర్మాణములు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, కృష్ణవేణితో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట బోర్డు ఏర్పాటు

*భువనగిరి, మార్చి 18 ప్రభాతవార్త:*

తెలంగాణలో ప్రముఖపుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట విషయంలోరాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమల బోర్డు తరహాలో యాదగిరి గుట్టకుబోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు అసెంబ్లీలో రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ ప్రకటన చేశారు.టీటీడీ తరహాలో



వైటీడీ ఏర్పాటు చేస్తున్నట్లుఆమె ప్రకటించారు. వైటీడీ బోర్డులో మొత్తం18 మంది సభ్యులు ఉంటారని.. వీరి పదవికాలం రెండేళ్లని చెప్పారు. వీరికి ఎలాంటి జీతభత్యాలు ఉండవని తెలిపారు. బోర్డు చైర్మన్తో పాటు సభ్యులకు జీతభత్యాలుండవని..



కేవలం టీఏ ఇస్తావ ..నిక్లారిటీ ఇచ్చారు.ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి పాలకమండలి అవసరమని, అందుకే ఈ నిర్ణయ ంతీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పర్యవేక్షణలోఆలయ పరిపాలన మరింత స్పష్టంగా ఉంటుందనిమంత్రి కొండా సురేఖ అభిప్రా యపడ్డారు.దేవాదాయ శాఖ పరిధిలో ఏటా రూ. 100 కోట్లఆదాయం వచ్చే ఆలయాలను ప్రభుత్వమే నేరుగానిర్వహించనుందని వివరించారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు మార్చి 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

202425 రబీ యాక్షన్ ప్లాన్ పై మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావాల్సిన షామియానాలు, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ వారి ద్వారా టార్బలినీ లు, వేయింగ్ స్కేల్స్, తేమ పరిశిలించే మిషన్లు, ప్యాడి క్లీనర్స్, కాలిబర్స్ మొదలైనవి అన్ని సెంటర్లలో సమకూర్చాలని తెలిపారు. పోలీస్ శాఖ వారు అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి బయటి రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అరికట్టవలసిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించినారు. తూనికలు కొలతలు శాఖ వారిని వేయింగ్ మిషన్స్, వేయింగ్ స్కేల్స్ అన్ని తనిఖీ చేసి స్టాంపింగ్ చేయవలసినదిగా సూచించారు. సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ను త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుటకుగాను ఏ ఓ, ఏ ఈ ఓ లకు తగిన శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. రవాణా శాఖ,



వ్యవసాయ శాఖ వారు ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి డి. రాజేశ్వర్, మేనేజర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ పి డి అప్పారావు, డి సి ఓ. ప డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఎల్ డి ఎం బాపూజీ, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సురేష్ కుమార్ రెడ్డి,తూనికలు కొలతల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పైలాన్ కట్టిన చౌటుప్పల్‌లోనే నీళ్లు లేవు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త*



గత ప్రభుత్వం ఎంతో న రపతిష్టాత్మకంగా ఇంటింటికి నల్లా నీళ్ల అని చెప్పి రూ.50 వేల కోట్ల అప్పులు తీసుకువచ్చి మిషన్ భగీరథ కోసం అప్పులు చేసి కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్లాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తాగునీటి సమస్యపై జరిగిన చర్చలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరైడ్ కలిగిన ప్రాంతంగా మునుగోడు చరిత్రలో ఉందని, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో ప్రస్తుతం భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయన్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని, 2011 జనాభా లెక్కల ప్రకారం చౌటుప్పల్ పట్టణానికి తాగునీటి కేటాయింపులు జరిగాయన్నారు. కానీ చౌటుప్పల్ ప్రాంతంలో అనేక రసాయన పరిశ్రమల ఏర్పాటుతో జనాభా పెరిగిందన్నారు. పెరిగిన జనాభా ప్రాతిపధికన తాగునీటి కేటాయింపులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని చౌటుప్పల్‌లో నివాసం ఉంటున్న జనాభా ప్రకారం తాగునీటి వసతి కల్పించాలని కోరారు.

# బడ్జెట్‌లో రజక వృత్తిదారులకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

*చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త*

రాష్ట్ర బడ్జెట్‌లో రజక వృత్తిదారులకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశంలు అన్నారు. మండలంలోని జైకేసారం, ఎస్.లింగోటం, చిన్నకొండూరు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.2500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, దాంట్లో కేవలం రూ.183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను అన్నింటిని అమలు చేయాలని కోరారు. జిఓ నెం.102 ప్రకారం ఆస్పత్రులు, కాలేజీలు, పోలీస్ బెటాలియన్లు, వివిధ దేశస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబడిన ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి



రజకులకు మొదటి ప్రాధాన్యతగా బిసిఎ కోటాలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పెడగంటి లింగస్వామి, రమేష్, కల్మాకుల సాలయ్య, పెడకంటి కుమార్, మహేష్, బీమారాజు, సుధాకర్, యాదగిరి, వెంకటేశం, మత్స్యగిరి తదితరులున్నారు.

# చిమిర్యాలలో మంచినీటి బోరు వేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 18 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన నిధుల నుంచి నూతన మంచినీటి బోరు బావిని మంగళవారం తొవ్వించారు. ఆ గ్రామ మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి పర్యవేక్షణలో మంచినీటి బోరు బావిని వేయించారు. బోరు వేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# అధ్యయనోత్సవ తిరుక్కళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి18*




,ప్రభాతవార్త: మండలంలోని బూరుగడ్డ శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరగనున్న అధ్యయనోత్సవ తిరుక్కళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రం ను ఆలయచైర్మన్ యరగాని గురవయ్య ,ఈవో ఎంపీ లక్ష్మణరావు లు మంగళవారం ఆలయప్రాంగణంలో ఆవిష్కరించారు.ఏప్రిల్ 8 తారీఖు నుంచి ఎనిమిది రోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఏప్రిల్ 12 శనివారం రాత్రి 10 గంటలకు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోల్లు ,కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించనున్నట్లు వారు చెప్పారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి కి ప్రత్యేక అర్చనలుఆలయంలోని క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి కి పంచామృతఅభిషేకములు అర్చకులు ఘనంగా నిర్వహించారు.108 నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,గంధ సింధూ రము తో అలకరించి పానకం వడపప్పు,వివిధ రకాల ఫలముల ు,పులిహోర,వడమాలలతో ప్రసాద నివేదన గావించారు.అనంతరం భక్తులకు ప్రసాదవినిమయం చేశారు. కార్యక్రమంలో గోపగాని యాద గిరి,మాధవిలత,మమునూరు వెంకటేశ్వర్లు, రాణి,కోగంటి రంగరామానుజన్,నీరజవల్లి, మంచాల శ్రీధర్, కవిత ,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, బాలబోయిన వెంకన్న,గోవ ర్ధన్,ములయచారి,సత్యనారాయణ,నాగరాజు,వీరమ్మ,పద్మ,భవాని,ఆలయ సిబ్బంది,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్‌లో ఆస్తపన్నుల వసూళ్లల్లో మున్సిపల్ సిబ్బంది వినూత్న నిరసనలు

*చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఆస్థిపన్ను బకాయిలు పెండింగ్‌లో ఉన్నటువంటి గఫార్ హాబీబ్ పెట్రోల్ బంకు, శ్రీ ప్రసన్న ఆంజనేయ ఫిల్లింగ్ స్టేషన్‌ల ముందు మున్సిపల్ సిబ్బంది వినూత్నంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. రెండు పెట్రోల్ బంకుల యజమానులు ఆస్తిపన్ను చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేయడంను నిరసిస్తూ ఈ చర్యకు పూనుకున్నట్లు తెలిపారు. రెడ్ నోటీసులు జారీ చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన లేక పోవడంతో మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బకాయిలు ఉన్నటువంటి వారు తక్షణమే ఆస్తిపన్నులు చెలించాలని, లేని పక్షంలో ఆస్తి జుప్తు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ రఘుపతి, వార్డు ఆఫీసర్లు దీప, సునిత, ధనమ్మ, హనుమాన్ ప్రసాద్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయాలయ కమిటీ ప్రతినిధులను సత్కరించిన పట్టణ ప్రముఖులు

*చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి, డైరెక్టర్లుగా కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవిగౌడ్‌లను మంగళవారం పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరి రాములు, రాఘవరెడ్డి, మాజీ కౌన్సిల్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, అయ్యప్ప ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్, బీమిడి మోహన్‌రెడ్డి, కాసోజు యాదయ్య, లింగాచారి, ఎల్లయ్య, నరసింహాచారి, మోహన్‌రెడ్డి, గోవర్ధన్‌చారి, నాంపల్లి వెంకన్న, వందనపు వెంకటేశం, గగనబోయిన జగన్, కందుల అశోక్‌రెడ్డి, కాసోజు నారాయణ, సుక్క సుదర్శన్, నరసింహా, తడక అమర్, కాసోజు మధు, ఓట్స్ రాజు, వల్లందాసు యోగేష్, దేశగోని రాజులతో పాటు ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, బుడిగ జంగాల సంఘం నాయకులు వస్తం యాదయ్య, కృష్ణ, తూర్పాటి దశరథ, పస్తం రాంబాబు, తూర్పాటి యాదయ్య, కల్యాణ్, సత్తయ్య, బుజ్జమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ, వెంకన్న, శ్రీను తదితరులున్నారు.



# ఉన్నత లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 18



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధన కోసం శ్రమిస్తూ చదువులో క్రీడలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నార్కట్‌పల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ డి.క్రాంతి కుమార్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అమ్మనబోలు స్టూడెంట్స్ ఫౌండేషన్ (ఏఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. డ్రగ్స్ మరియు మత్తు పానీయాలు బారిన పడకుండా ఏదో ఒక మంచి పని లో నిమగ్నమవుతూ ఆర్థికంగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను మరియు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అదే పాఠశాలలో పని చేసిన పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్యను అభినందించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి మంచి మార్కులు సాధించాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి గారు మరియు అమ్మనబోలు స్టూడెంట్స్ ఫౌండేషన్ చైర్మన్ చింతకాయల పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులైన పూర్వ విద్యార్థులు శివ, రమేష్, సతీష్ కిరణ్, గణేష్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, శ్రవణ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భయంతో కాకుండా భవిష్యత్తుకు బాటలుగా పరీక్షలను భావించాలి - హరికృష్ణ

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 18



విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనేటప్పుడు భయంతో కాకుండా భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా లక్ష్యాన్ని పెట్టుకొని విజయాన్ని చేరుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని నెమ్మాని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.నీరజతో కలిసి అందజేసి మాట్లాడారు. పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ బుర్రి ఎల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మజ, మాధవి లత, పద్మావతి, అరుణ, నరసింహ, శ్రీనివాస్, గోవర్ధన చారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీరేశం చిత్రపటాలకు క్షీరాభిషేకం

కట్టంగూర్, మార్చి 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమన్ని కాంస్తూ బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ ఆమోదించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంల చిత్రపటానికి కట్టంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, మాజీ సర్పంచ్ బెజవాడ సైదులు, బూరుగు శ్రీను, మాజీ ఎంపిటిసిలు ఎడ్ల రాములు, దార బిక్షం, ఐతగోని నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్ , బండారు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, మర్రి రాజరత్నం, గౌడ సంఘం అధ్యక్షులు, కొంపల్లి యాదయ్య గౌడ్, సోమగాని రామకృష్ణ గౌడ్, గోషిక అంజన్ కుమార్, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య, రెడ్డి పల్లి వీరస్వామి, గుండు శేఖర్, ముక్కాముల శేఖర్, బుచ్చల వెంకన్న, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొలిపాక సురేందర్, అనంతుల సురేష్, గణేష్, పొడిచేటి శ్రీకాంత్, కాపుగొంటి గోపి, కోమటి దశరద, తోటకూరి చంద్రయ్య, చిలుముల సైదులు, గాదపాక మధు, చిక్కుల్ల లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఐతగోని సైదులు గౌడ్ , మద్దెల గణేష్, అనంతుల బన్ని. తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో జీవితంలో ఉన్నత స్థానాలకు ఎంఈఓ అంబటి అంజయ్య

కట్టంగూర్, మార్చి 18, ప్రభాతవార్త

కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి ఎంఈఓ అంబటి అంజయ్య పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి సాధించాలంటే చదువు ఒక్కటే మార్గమని,



కష్టంతో ఇష్టపడి చదివిన వారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. ఉన్నత చదువులు చదవడానికి పదో తరగతి కీలకమని విద్యార్థులు పట్టుదలతో పరీక్షలు రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, కుటుంబ సభ్యులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో తమ జ్ఞాపకాలను ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహాలక్ష్మి మ్మ, ఆంథోని, సునంద, పంతంగి విఠల్ కుమార్, యం.ఏ.గపూర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.31.80 లక్షలకు కట్టంగూర్ సంత వేలం

**కట్టంగూర్, మార్చి 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మేజర్ గ్రేడ్ 2 కట్టంగూర్ గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న పశువుల సంత, తై బజార్ ల నిర్వహణకు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు, ఇంచార్జి మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతిల ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు నిర్వహించారు. పశువుల సంత వేలం పాటలో ఐదుగురు పాల్గొనగా కట్టంగూరుకు చెందిన చెరుకు నరసింహ రూ.31.50 లక్షలకు సంత వేలం పాటను దక్కించుకున్నారు. అదేవిధంగా తైబజార్ నిర్వహణ కోసం నిర్వహించిన పాటలో 8 మంది పాల్గొనగా వారిలో కట్టంగూరు కు చెందిన పంతంగి రాములు రూ. 1.81 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది సంత పాట రూ. 31.50 లక్షలు పలుకగా ఈసారి 30 వేల ధర అధికంగా రాగా తైబజార్ బజార్ సైతం రూ.1.75 లక్షలు కాగా ఈసారి ఆరు వేలు అధిక ధర వచ్చింది. ఈ వేలం పాటల్లో పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, ఎరుకలి సత్తయ్య, కాపుగంటిశీను, కానుగు వెంకటేశ్వర్లు, ఎలగందుల బాలచందర్ పాల్గొన్నారు.



## ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు సభ

చిట్యాల రూరల్, మార్చ్ 18, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఆపాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున చదువుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. కష్టపడి చదివి భయం లేకుండా పరీక్షలు మంచిగా రాయాలని, శతశాతం ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో గడిపిన అనుభూతులను పరస్పరం పంచుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డి. వెంకన్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పి. రాంభూపాల్, ఉపాధ్యాయులు ఎస్. రవి, పి. వెంకన్న, వి. రామ్మోహన్, డి. వెంకన్న, పి కృష్ణారెడ్డి, సిహెచ్ వివంచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరడలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

చిట్యాల రూరల్, మార్చ్ 18, ప్రభాతవార్త :



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మహిళల కోసం స్నేహ క్లబ్ నల్గొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని రీజనల్ చైర్పర్సన్, ఎంజేఎఫ్ లయన్ గడ్డం ప్రదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ సరళ యాసతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని కోరారు. శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్ల ఇందిర, శారద, మామిడిపల్లి దీపిక, స్నేహ క్లబ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాలకు బెంచీల వితరణ

చిట్యాల రూరల్, మార్చ్ 18, ప్రభాతవార్త :




చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 199798 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు సుమారు రూ. 20వేలు ఖర్చు చేసి నాలుగు బెంచీలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏర్పుల సుధాకర్, డాక్టర్ నూతి శ్రీను, మోర ధనుంజయ, పొట్లపల్లి స్వామి, గుండెపూరి శ్రీను, శిరస్సు రవీందర్, ఏర్పుల సైదులు, జెల్ల హరికృష్ణ, సాపిడి శేఖర్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు బుంగపట్ల తిమ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.